సంపుటి 33 సంచిక 112 డిశెంబర్ 2018

పూని ఏదైనా ఒక మేలు చేసి జనులకు చూపవోయి



## విషయ సూచిక

సంపాదకీయం – విజయ మాధవి గొల్లపూడి........ 2

సెక్రెటరీ రిపోర్ట్ – రమేష్ మున్నె........ 3

### శీర్షికలు

సాయితో సాయి బా.ని.స. – త్యాగరాజు ఆత్రేయపురపు ........ 6

జగద్గురువులు – మధు మద్దాలి........ 9

తెలుగు వ్యాకరణం – కట్టుపల్లి ప్రసాద్........ 11

సమీక్ష కళాభారతి - పద్మ మల్లెల........ 17

ప్రపంచ సాహితీసదస్సుల ఆవశ్యకత - మల్లికేశ్వర రావు కొంచాడ........ 19

మన తెలుగు సాహిత్యం ఒక అమృత భాండాగారం - విజయ గొల్లపూడి ........ 22

అమెరి"కారుకూతలూ - చిట్టెన్ రాజు వంగూరి........28

క్రిస్మస్ సందేశం - నీతిక నాయుడు........ 33

మంచి పుస్తకం - విజయ చావలి........ 35

కళ్ళజోడు - శ్రీదేవి పెయ్యేటి........ 39

భాగవతంలో పరమాత్మ - రంగారావు పెయ్యేటి........ 46

భయం వద్దు జయమే నీ హద్దు - అమర్ నాథ్ జాగర్లపూడి........ 49

Telugu Association Inc.
PO Box -1382, Parramatta, NSW 2124
ABN : 56 303 933 034
www.sydneytelugu.org
పూని ఏదైనా ఒక మేలు చేసి జనులకు చూపవోయి!

email: vahini@sydneytelugu.org

| ఎడిటర్ | అసోసియేట్ ఎడిటర్ | వెబ్ అడ్మిన్ |
|---|---|---|
| విజయ మాధవి గొల్లపూడి | సాయి లక్ష్మీనారాయణ గొల్లపూడి | అపర్ణ సుసర్ల |

# సంపాదకీయం

మా తెలుగు వాహిని పాఠకులకు స్వాగత గీతం పలుకుతున్నాము. 2018 సంవత్సరం ఆఖరి నెల డిశెంబర్ నెల అంతా కోలాహలంగా ఉంటూ మీరు అందరు ఆనందపుటంచులలో విహరిస్తున్నారని భావిస్తున్నాము. ఈ నెల 16 వ తేదీనుంచి ధనుర్మాసం ప్రారంభం. నెల అంతా రంగవల్లులు, ముగ్గులతో తెలుగు వాకిట్లు కళకళలాడుతాయి. ఈ నేపథ్యంలో పరమ భక్తురాలు గోదాదేవిని వాహిని ముఖచిత్రంగా అందించాము. ఈ నెలతో జగద్గురు ఆదిశంకరాచార్యుల వారి జీవిత విశేషాలు ముగిసాయి.సమగ్రంగా వ్యాసాన్ని అందించిన మధు మద్దాలిగారికి ధన్యవాదములు.సాహితీ సదస్సుకు విచ్చేసిన శ్రీ చిట్టెం రాజు గారు వాహిని పత్రిక చాలాబాగుందని, వాహిని బృందానికి చక్కని ప్రశంసలు తెలిపారు. వాహిని పత్రికకు శీర్షికలు, రచనలు అందిస్తున్న ప్రతి ఒక్కరికి పేరుపేరున కృతజ్ఞతలు. మెడికల్ ఆస్ట్రాలజి గత నెల ముగిసింది.

తెలుగు వాహిని మీలోని సృజనాత్మకతకు, రచనావ్యాసాంగానికి ఒక దర్పణంవంటిది. వచ్చే క్రొత్త సంవత్సరానికి మన సిడ్నీ తెలుగు తేజములు అందరు ముందడుగు వేస్తూ ముగ్గులు, సంక్రాంతి పిండివంటలు, కథలు, కవితలు వాహిని పత్రికకు పంపగలరని ఆశిస్తున్నాము.

మన ప్రియమైన తెలుగు వారందరికీ క్రిస్మస్ మరియు నూతన సంవత్సర శుభాకాంక్షలు. ఈ ఏడాది సెలవలకు భారతదేశం మరియు ఇతర దేశాలకు విశ్రాంతి కోసం వెడుతున్న మీరు అందరు క్షేమగా వెళ్ళి మంచి మంచి తీయని జ్ఞాపకాలతో తిరిగి రావాలని ఆకాంక్ష. ప్రస్తుతానికి ఈ 2018 సంవత్సరానికి డిశెంబర్ 31 న వీడ్కోలు చెప్పేసి క్రొత్త ఆశలు, ఆశయాలతో 2019 సంవత్సరానికి  స్వాగతం పలుకుదాం.

మళ్ళీ క్రొత్త సంవత్సరంలో చక్కని తెలుగు విశేషాలతో మిమ్మలిని కలుసుకుంటాను.ప్రస్తుతానికి వాహిని మాసపత్రికలో అన్ని పేజీలు తిరగేయండి.సదా మీ ఆనందాన్ని కోరుకునే

మీ శ్రేయోభిలాషి,

విజయ  గొల్లపూడి  0438293687

vahini@sydneytelugu.org

## ఎక్జిక్యుటివ్ కమిటీ


ప్రెసిడెంట్: సతీష్ వరదరాజులు
0408 469 758


వైస్ ప్రెసిడెంట్:  శ్రీ మధు బైరెడ్డి
0425 209 397


సెక్రెటరీ: రమేష్ మన్నె
0401 507 409


ట్రెసరర్:మూర్తి ఓలేటి
0402 137 475


కమిటీ మెంబర్: నరసింహారావు పెద్దాడ
0456 226 000


కమిటీ మెంబర్: మోహన్ కుమార్ పరస్సు  0419 219 526


కమిటీ మెంబర్:  హరిబాబు కొల్లూరి
0425 291 032

## సబ్ కమిటీలు


వాణి కన్వీనర్ : సారధి మోటమర్రి
0430 002 130


వాహిని ఎడిటర్:
విజయ గొల్లపూడి  0438 293 687


తెలుగు స్కూల్ కోఆర్డినేటర్
మల్లిక్ రాచకొండ  0431 680 092


వనితా మండలి  కోఆర్డినేటర్
శోభ వెన్నలకంటి - 8901 3636


వెబ్ అడ్మిన్ : అపర్ణ సుసర్ల
0400 031 546


సిడ్నీ తెలుగు సీనియర్స్  కోఆర్డినేటర్
రవి సీతంరాజు

## UIA మెంబర్


శ్రీని పిల్లమఱ్ఱి
0452 025 666

## ఫైనాన్సియల్ అడ్వైసరి కమిటీ (FAC)


మూర్తి వోతుకూచి


శ్రీనాధ్ ఖండవల్లి


సుందరం రాచకొండ


ఆడిటర్
మధు వెన్నెలకంటి


పబ్లిక్ ఆఫీసర్
రవి సీతంరాజు

# SECRETARY REPORT

Dear respected STA members,

Welcome to the November edition of Secretary Report.

As all of you know, this year's Deepavali celebrations were held on the 10th November 2018 at Bahai Centre, 107 Derby Street, Silverwater.

There were about 450+ guests attended this event. Our overseas chief guests Dr Yarlagadda Lakshmi Prasad, Sri Vanguri Chitten Raju, Sri Sai Rachakonda, Sri Vamsee Ramaraju, Sri Akella Raghavendra and Sri Babu Gogineni's presence made the event very memorable and their speeches were mesmerising. Other overseas artist Smt Yellavati Seshu Rani Mokkapati entertained with her devotional songs. Talented singers Smt VijayaLakshmi and Sri Praveen Koppolu engaged closely with audience and entertained until the very end of the event. Our local Telugu badi kids, our sub-committee members and other local Telugu members entertained with their mesmerising talent. Moreover, our own MC, Pushpa Kakani handled the stage co-ordination very well along with Miss Lahari Manne in delivering flawless entertainment.

Local chief guest Geoff Lee, Member of Parliament, Parramatta also attended the event and conveyed Deepaavali wishes on behalf of the NSW Govt. There were many other local community leaders, various Telugu association committee presidents and members attended the event.

STA presented awards to all the overseas artists for their tireless and invaluable service to the Telugu community across the globe.

Our own local STA life member Sri Srinivas Kuchi garu was also honoured with a lifetime achievement award for his services to our Telugu Community and to the wider Australian community.

Secretary of Sydney Telugu conveyed the vote of thanks as part of the Telugu Vani program on Saturday the 17th November.

Executive Committee would like to thank all participants, life members, sponsors and especially volunteers who supported in every step in the success of this event.

Upcoming Activities:

1) Telugu Badi Annual Day - Event from STA

Date: 9th Dec'18 (Sunday)    Times: 12:00 pm to 6:00 pm

Venue: Epping West Public School Epping

2) Ugadi - Tentative date: 13/04/2019

Best Regards,

Ramesh Manne

Secretary, Sydney Telugu Association















❖❖❖❖❖




❖❖❖❖❖

**Vahini**

**వాహినికి మీ రచనలు పంపడానికి, సూచనలు, స్పందనలు తెలుపడానికి మీరు పంపవలసిన మా చిరునామా - vahini@sydneytelugu.org**

Newsletter of Telugu Association Inc., Sydney published in

*Telugu*,

The second largest language spoken in India

❖❖❖❖❖

**విజ్ఞప్తి**

మీ శీర్షికలు, వాణిజ్య ప్రకటనలు వాహిని పత్రికలో ప్రచురించడానికి, విజయ మాధవి గొల్లపూడి vahini@sydneytelugu.org ద్వారా సంప్రదించగలరు. మీ ప్రచురణలు ప్రతి నెల 25వ తారీఖు లోపల పంపవలసినదిగా విజ్ఞప్తి. మీ రచనలతో పాటు ధ్రువీకరణ పత్రము, వాహినిలో ప్రచురించుటకు అంగీకార పత్రము జతపరచగలరు.

Disclaimer: It may be that this magazine uses some freely available content and material from web purely for informative purposes.

❖❖❖❖❖

# సాయితో సాయిబానిస అనుభవాలు – 8

**అనువాదం శ్రీ త్యాగరాజు ఆత్రేయపురపు, హైద్రాబాద్**



Baba Temple Regents Park

సాయితో సాయిబానిస అనుభవాలు - 8

శ్రీ షిరిడీ సాయి సశరీరంతో షిరిడీలో ఉన్న రోజులలో బాబా గారి అనుమతితో షిరిడీ ప్రజలు బయట గ్రామాలకు వెళ్ళేవారు. మరియు వారిని దర్శించుకోవడానికి వచ్చినవారు వారి అనుమతి ఆశీర్వచనాలనూ తీసుకున్న తరవాతనే తిరిగి తమ స్వగ్రామాలకు వెళ్ళేవారు. అది ఒక నియమంలా ఉండేది. ఈ పద్ధతిని పాటించినవారంతా ఎటువంటి కష్టాలూ లేకుండా తమ యాత్రలను పూర్తి చేసుకునేవారు. శ్రీ సాయి ఆదేశాలను పాటించనివారు అనేక కష్టాలను ఎదుర్కోవలసి వచ్చేది. ఈ విషయాలన్ని శ్రీ సాయి సచ్చరిత్రలో విపులీకరంగా చెప్పబడింది. 1992 లో

బాబాగారి ఆదేశానికి వ్యతిరేకముగా నేను కొనసాగించిన ప్రయాణము వివరాలు మీకు తెలియపర్చదలచుకున్నాను.

అది 1992 వ సంవత్సరము ఏప్రిల్ నెల. నా భార్య బలవంతము వలన నంద్యాల పట్టణములో ఉన్న నాకు కాబోయే అల్లుడి గురించిన వివరాలు సేకరించడానికి వెళ్ళాలని నిశ్చయించుకున్నాను. అప్పటికే వివాహము నిశ్చయము అవడం వల్ల అలా చేయడం భావ్యం కాదనుకున్నాను. కాని నా భార్య వెళ్ళితీరవలసిందే అని పట్టు పట్టింది. ఈ సందిగ్ధావస్తలో నాకు సలహాను ఇమ్మని శ్రీ సాయిని ప్రార్ధించి కళ్ళుమూసుకుని శ్రీ సాయి సచ్చరిత్రలో ఒక పేజీ తెరిచాను. అది 9వ అధ్యాయములో 84 వ పేజీ. అందులోని సందేశము "పల్లె విడిచి బయటకు పోవలదు ". ఈ సందేశము ద్వారా బాబా నన్ను నంద్యాల పట్టణానికి వెళ్ళవద్దని ఆదేశించుచున్నారని గ్రహించాను. కాని నా భార్య బలవంతం మీద నాకాబోయే అల్లుడి వివరాలు తెలుసుకోవడానికి రాత్రి నంద్యాల పట్టణానికి బయలుదేరాను. మరుసటి రోజు ఉదయం (మహాశివరాత్రి పర్వదినము ) నా అల్లుడుగారి ఇంటికి వెళ్ళాను. ముందుగా తెలియపరచకుండా హటాత్తుగా వారియింటికి చేరుకోవటం వారికి కొంచెం ఇబ్బంది కలిగించింది. నేను మహానందిలో మహాశివరాత్రి పుణ్యదినమున పూజలు చేయించడానికి మహానందికి వెడుతూ అతనిని చూడటానికి వచ్చానని అబద్ధము చెప్పాను. ఆయన ఆరోజున తన స్నేహితులతో కలిసి అహొబిలం వెళ్ళడానికి నిశ్చయించుకుని నన్ను కూడా వారితో కలిసి చెప్పారు. నేను వారి ఆహ్వానానికి అంగీకరించి వారితోను వారి స్నేహితులతోను కలిసి అహొబిలము చేరుకున్నాను. అహొబిలములో శ్రీ నరసిం హస్వామికి పూజలు పూర్తి చేసుకుని మధ్యాహ్నము 12 గంటల తరువాత బస్సు స్టాండ్ కు వచ్చాము. సాయంత్రము 4 గంటల వరకు తిరుగు ప్రయాణానికి బస్సులు లేవని తెలుసుకుని అందరమూ 8 కిలోమీటర్ల దూరంలో ఉన్న గ్రామానికి కాలినడకన బయలుదేరాము. ఆ మండుటెండలో నేను నడవలేకపోతున్నాను. బాగా అలసిపోయి నిస్సత్తువగా ఉన్నాను. తాగడానికి మంచినీరు లేదు. సేదతీర్చుకుందుకూ ఏ చెట్లకు ఆకులు లేక నీడ కూడా లేదు. ఆ మార్గము గుండా పోతున్న చిన్న వాహనములవారు ఎవ్వరూ మాకు సహాయము చేయడానికి తమ వాహనాలను ఆపలేదు. నాకు కాబోయే అల్లుడు అతని మిత్రులు వడివడిగా ముందుకు నడవసాగారు. నేను ఆ మండుటెండలో నడవలేక రోడ్డుకు అడ్డముగా నిలబడి శ్రీసాయినామమును జపింప సాగాను. నా అదృష్ట వశాత్తు ఒక లారీ నా ముందు ఆగింది.. నేను కళ్ళు తెరిచి ఆ లారీ వైపు చూసాను. ఆ లారీపై శ్రీ షిరిడీ సాయినాధులవారి అభయహస్తముతో ఉన్న పటము మరియు శ్రీ షిరిడీసాయి లారీ సర్వీసు అనే అక్షరాలు చూసి తన్మయత్వములో కళ్ళు తిరిగి రోడ్డు మీద పడిపోయాను. నా కాబోయే అల్లుడు వారి మిత్రులు ఆ లారీ డ్రైవరు అందరూ కలిసి నన్ను ఆ లారీలో పరుండబెట్టారు. ఆ లారీ డ్రైవరు మమ్ములని దగ్గరలో ఉన్న గ్రామములో చేర్చాడు. ఆ లారీ డ్రైవరు నన్ను

దగ్గరలో ఉన్న హోటలుకు తీసుకుని వెళ్ళి తాగడానికి ఒక సోడా కొని పెట్టి తన చేతి సంచినుండి ఒక గజ నిమ్మపండు ఇచ్చి నా చేత నిమ్మరసము తాగించాడు. ఆ లారీ డ్రైవరు మమ్మలని అక్కడ వదలిపెట్టి వెడుతూ అన్నమాటలు " ఇక మీదట నీగురువు మాటలను పెడచెవిని పెట్టి యిటువంటి కష్టాలను కొని తెచ్చుకోవద్దు." ఈ మాటలకు నేను నిశ్చేష్టుడినయ్యాను. సాక్షాత్తూ శ్రీ సాయినాధులవారే ఈ లారీ డ్రైవరురూపములో వచ్చి నన్ను కాపాడినారని తలచి వారికి నా రెండు చేతులతో నమస్కరించి కృతజ్ఞతలు తెలియచేసుకున్నాను.

జై సాయిరామ్

❖❖❖❖❖

తెలుగు వాణి వ్యాపార ప్రకటనలికి కాని, ప్రోగ్రాం గురించి మీ అభిప్రాయాన్ని కాని, తెలుగు వాణి లో పాల్గొనడానికి కాని తెలుగు వాణి కన్వీనర్ సారధి మోటమర్రి గారిని 0430 022 130 మీద గాని లేదా email vani@sydneytelugu.org ద్వారా గాని సంప్రదించండి. మీరు తెలుగు వాణిని రేడియో 98.5FM ద్వారా ప్రతి శనివారము 8:30AM నుంచి 10:30AM(AEST) వరకు వినవచ్చును. అలాగే ప్రపంచంలో ఉన్న సిడ్నీ తెలుగు వాణి శ్రోతలు ఆ సమయంలో http://www.2000fm.com/ ద్వారా వినవచ్చును.

❖❖❖❖❖






# జగద్గురువులు

||సదాశివ సమారంభాం వ్యాస శంకర మాధ్యమం, అస్మదాచార్య పర్యంతాం వందే గురు పరంపరాం ||

||గురవే సర్వ లోకానాం భిషజే భవరోగినాం, నిధయే సర్వ విద్యానాం దక్షిణామూర్తయే నమః||

||శ్రీ గురుభ్యోన్నమః||

- శ్రీ మధు మద్దాలి, సిడ్నీ

శ్రీ శంకరులు శిష్యులతో కొంతకాలము శృంగగిరి యందే ఉండిరి. ఇంతలో తల్లి తన అవసాన దశ సమీపించిందని తెలుసుకున్న శంకరులు యోగశక్తితో ఆకాశమార్గాన తల్లి దగ్గరకు చేరెను. అవసాన దశలో ఉన్న తల్లిని చూచి ఆమె పాదాలకు మ్రొక్కగా ఆర్యాంబ కన్నులు తెరిచి శంకరులను చూచి, సంతోషించి తనకు శాస్త్ర విహితంగా సంస్కారము కలిగించి పుణ్యలోకాలు కలిగించమనెను. శ్రీ శంకరులు ఆ శ్రీహరిని ధ్యానించుచుండగా, తల్లి ఆర్యాంబ ప్రాణమును వదిలిన తోడనే విష్ణు దూతలు మనోహరమైన విమానమును తెచ్చి వైకుంఠమునకు తీసుకు వెళ్ళను. శ్రీ శంకరులు తల్లికిచ్చిన మాట ప్రకారమునే అంత్యక్రియలు చేయదలచి బంధువులను పిలువగా వారు వచ్చి యతి కర్మలు చేయకూడదని, అగ్నిని ఇవ్వడానికి నిరాకరించారు. శంకరులు చితిపేర్చి తన తల్లి కళేబరము యొక్క కుడి చేతిలో అగ్నిని పుట్టించి దహన సంస్కారములు కావించెను.

పిమ్మట శ్రీ శంకరులు శిష్య బృందంతో దిగ్విజయ యాత్రకు ప్రయాణమయ్యెను. భూమండలమున జంబూద్వీపము ప్రశస్తమయినది, అందు భరత వర్షమున కాశ్మీర దేశము ప్రఖ్యాతి గాంచినది. అక్కడ నాలుగు దిక్కులా ద్వారములు గల శారదా ఆలయములో ఒక మండపముపై సర్వజ్ఞ పీఠము ఉన్నది. ఆ పీఠమును అధిష్టించుటకు సర్వజ్ఞుడు ఒక్కడే అర్హుడు. ఆ ద్వారముల యందు గల తార్కికులు, సాంఖ్యులు, నాస్తికులు, జైనులు అందరిని ఓడించి సాక్షాత్తు పరమశివుని గా గుర్తింపబడి అందరి పూజలందుకున్నారు శ్రీ శంకరులు. అప్పుడు శ్రీ శంకరులు పరివారముతో సర్వజ్ఞ పీఠము అధిష్టించెను దేవదుందుభులు మ్రోగెను, పుష్పవర్షము కురిసెను దేవతలు జయ జయ ధ్వనులు చేసిరి, **శంకర భగవత్పాదులు జగద్గురువులయ్యారు.**

అనేక జన్మల పుణ్య విశేషము గలవారికి మాత్రమే నిరాకారము, నిరాలంబం, నిర్వికారము అగు నిర్గుణ పరబ్రహ్మ ధ్యానం, అందరికీ సాధ్యపడదు కావున సామాన్య ప్రజలకు శైవము, శాక్తేయము, వైష్ణవము, సౌరము, గాణాపత్యము, కౌమారము అను షణ్మతములను ఆశ్రయించి వేద శాస్త్రమును సగుణోపాసన చేయమని ఉపదేశించిరి. అది మొదలు శంకర భగవత్పాదులు షణ్మతాచార్యులుగా బిరుదాంకితుల య్యెను. జగద్గురువులు ఎక్కడెక్కడ ఉగ్ర బీజాక్షరములు గల యంత్రములున్న దేవాలయములలో శాంతి బీజాక్షరములతో సాత్విక కళలతో కొత్త శ్రీ చక్రాలను ప్రతిష్టించిరి. కంచి కామాక్షి అమ్మవారి విగ్రహం ముందు ఆదిశంకరులు సాలగ్రామ శిలపై స్వయంగా లిఖించి ప్రతిష్టించిన శ్రీ చక్రం పరాశక్తి సూక్ష్మ రూపిణిగా దర్శనమిస్తున్నది.

శ్రీ జగద్గురువులు భరత భూమిని ఒక మహత్తరమైన యజ్ఞ భూమి గా భావించి వైదిక ధర్మ సంరక్షణార్థం నాలుగు పీఠాలను స్థాపించెను. తూర్పున పూరీ జగన్నాథ పీఠమునకు ఋగ్వేద ప్రధానంగా పద్మపాదులు అధిపతిగా, దక్షిణమున శృంగేరి పీఠమునకు యజుర్వేద ప్రధానంగా సురేశ్వ
రులను అధిపతిగా, పశ్చిమాన ద్వారక పీఠమునకు సామవేద ప్రధానముగా హస్తామలకులను అధిపతిగా, ఉత్తరాన బదరీ కేదార ములో అధర్వ వేద ప్రధానముగా తోటకాచార్యులు అధిపతిగా చేసి, శాశ్వత అధిపతులుగా నియమించెను. తరువాత జగద్గురువులు బదరికాశ్రమముని చేరి బదరీనాథ్ ని సేవించి కేదార క్షేత్రమున కు చేరెను. కేదార క్షేత్రం నందు మంచు దట్టంగా ఉండుటవలన శిష్యులు

తీవ్రమైన బాధకు తట్టుకోలేక వేడినీటి గంగని ప్రవహింప చేయమని శంకరులను ప్రార్ధించెను. శ్రీ శంకరులు పరమశివుని ప్రార్ధింపగా, వేడినీటి గంగ ప్రవహించెను.

పూర్వము దేవతల ప్రార్ధన అంగీకరించి పరమశివుడు భువికి అవతరించి వైదిక ధర్మమును నిలబెట్టి వేదాంత మార్గమును నెలకొల్పెను. ఇప్పుడు మరల బ్రహ్మ, విష్ణు, ఇంద్ర, చంద్ర, అగ్ని, వరుణ, వాయు దేవతలందరూ సమావేశమై తిరిగి శంకరుని కైలాసమునకు కొనిపోదలచిరి. దేవతల ప్రార్ధనలు మన్నించి శంకర జగద్గురువులు కైలాసగిరి చేరదలచిరి. నందీశ్వరుని తో పాటుగా పార్వతి మరియు ప్రమధ గణములు వచ్చి చేతులు జోడించి నిలుచుండ, శ్రీ శ్రీ శ్రీ ఆది శంకర భగవత్పాదాచార్యులు వెంటనే శివసాయుజ్యము పొంది పరమశివుడై ప్రకాశించిరి.

ఇంత పరమోత్కృష్టమైన జగద్గురువులు శ్రీ శంకర భగవత్పాదాచార్య వారి చరిత్రను మరిఒకమారు మననం చేసుకునే అదృష్టాన్ని కలిగించిన జగన్మాతకు నా సాష్టాంగ నమస్కారములు సమర్పించుకుంటూ, ఈ అవకాశం ఇచ్చిన విజయ గొల్లపూడి గారికి,తెలుగు అసోసియేషన్ వారికి మరియు ఈ రచనకు పరిశీలించిన గ్రంధముల యొక్క గ్రంధకర్త లకు ధన్యవాదములు తెలియచేస్తున్నాను.

**||శ్రీ శ్రియాంబ సమేత శ్రియానంద నాథ పర్యంతాం వందే గురు పరంపరాం||**

**జయ జయ శంకర హర హర శంకర**

**జయ జయ శంకర హర హర శంకర**



కేదార్ నాథ్

❖❖❖❖❖

# తెలుగు వవ్యాకరణము (ఛందశ్శాస్త్రం)

తెలుగు వ్యాకరణము

**- శ్రీ ప్రసాద్ కట్టుపల్లి, హైద్రాబాద్**



ఛందశ్శాస్త్రం ,,,,9 వ భాగము

పద్య రచనలోకి అడుగిడ బోయే ముందు గణముల సంక్షిప్త సమాచారము మననం చేసుకుందాము.....,

.
మీరందరు తేలికగా గుర్తుంచు కొనే విదముగా,,,ముఖ్యమైన గణముల సమాచారం,పొందు పరచాను చూడండి

1..ఏకాక్షర గణములు (పదములు).....2.

a) శ్రీ ,,గురువు,,,U,,,,,, b) పొ..,,,, లఘువు .,,,I

2..ద్వ్యక్షర గణాలు(పదములు).,,,,,,,4

a)-గల(హగణం)1గురువు 1లఘువు ,,,,,,U I.,రామ

b)-లగ(వగణం)1లఘువు 1గురువు,,,,,,,,,I U..రమా

c)-గగ (గా) రెండు గురువులు ,,,..........,,,UU,,రామా

d)-లల (లా) రెండు లఘువులు.,,,,,,,,,,,,,,,,I I .,రమ

3-త్ర్యక్షర (మూడు అక్షరముల)ణములు,,,,,,,,8..

A,,గురువు ప్రధానముగా,,,4

a).భ గణము,,ఆది గురువు....,U I I,,,రాముడు

b).జ గణము,,మద్య గురువు,.,I U I,,మురారి

c).స గణము,,అంత్య గురువు,,I I U,,శివుడా

d).మ గణము,,అన్నీ గురువు..UUU..రారాజా

B,,లఘువు ప్రధానముగా గల గణములు.,,4

e).య గణము ఆది లఘువు ,,IUU, సితారా

f).ర గణము,,మద్య లఘువు,. UIU,, మాధవా

g).త గణము,,అంత్య లఘువు. ,UUI, కోసేరు

h).న గణము,,అన్నీ లఘువులు..I I I,, విమల

(భ జ స మ,,,,, య ర త న,,,ఇలా గుర్తు ఉంచు కోవచ్చు)

వీటికి "గణాష్టకము" అని పేరు ..ముఖ్యంగా గుర్తుంచు కోవలసిన విషయం ఏవరుసలో చెబితే అదేవరుస వ్రాయాలి పలకాలి వరుస తప్పకూడదు, ఒక గురువు రెండు లఘువులు అన్నారనుకుందాము అప్పుడు

U I I,,,ఇలాసే వ్రాయాలి గుర్తించాలి

(IUIఇలా వ్రాయ రాదు గుర్తించ రాదు,,ఇది తప్పు రావలసిన గణం రాదు వేరొక గణం వస్తుంది)

4.చతురక్షర గణాలు.4 అక్షరాల గణాలు ,,,,16

వీటిలో 3 మాత్రమే ప్రధానమైనవి మిగిలినవి ఊహాత్మకాలు.,

a)నల.,.నగణము+లఘువు ,,IIII.,.తిరుపతి

b)నగ.,,నగణము+గురువు,,,,IIIU.,,నరవరా

c)సల,,సగణము+గురువు.,,,IIUI..సురరాజు

5..సూర్య గణములు .,.,,రెండు

a,,,,,గల.,UI.,రామ(హగణం అన్నా ఇదే)

b,,,,,నగణం,,,,III.,,,(శివుడు)

6-ఇంద్ర గణములు.,,,,6

నల,,......,.....,IIII.., ,మరిమరి

నగ......,... .,.,IIIU... భరతుడా

సల.,......,.,,,.,IIUI...సురరాజు

భ,,,భ గణం,,,,UII....నారద

ర,,ర గణం,,,,,,UIU...పార్వతీ

త..త గణం.,,,,UUI,..రారాజు

(ఈ ఆరును ఇంద్ర గణములు )

కం//

"నల నగ సల భ ర త లునా
 నెలమిని నీయారు గణంబు లింద్ర గణంబుల్!
 గల నగణము లీరెండును
 జలజాప్త గణంబులయ్యె జగదాధారా! "

(జలజాప్తుడనగా సూర్యుడు)

పద్య రచన గురించి పద్యాల రకాలను గురించి తెలుసుకోవటానిముందు ఉపయుక్తముగా ఉంటుందని ఓ సారి మననం చేసు కున్నాము కాని ఇంతకు పూర్వమే కూలంకషంగా,,ఈ గణాలు ఏర్పడే విధానము గురించి మనం చర్చించుట జరిగినది,,,,,,

అలాగే యతులను గురించి కూడ సంక్షిప్తముగా తెలుసు కొని పద్య రచనలోకి అడుగిడదాము,,,

భీమన పది చెప్పె ననం
తా మాత్యుడుచేసె వెనుక యతులిరువది నా
ల్గా మీదఁ గొందఱు కవి
గ్రామణు లిరువదియు నేడు గావించి రొకన్

(అప్పకవి అప్పకవీయం)

పద్యానికి యతి, ప్రాస.. హృద్యం,ప్రాణం,అందం.. ఇవి ఏదోవిధంగా పెట్టడం కాదు. సరిగా ఉండాలి. తిక్కన సోమయాజి తన నిర్వచనోత్తర రామాయణం లో (1-7)... యతి ప్రాసల గురించి ఇలా చెప్పాడు.

తెలుగు కవిత్వము చెప్పం
దలచిన కవి యర్థమునకు దగి యుండెడు మా
టలు గొని వళులం బ్రాసం
బులు నిలుపక యొగిని బులిమి పుచ్చుట చదురే!

తిక్కన ఎంత చక్కగా చెప్పడో చూడండి. .
పులమొద్దు అంటున్నాడు. కనుక యతి ప్రాసలు ఏవో వేసేసి పద్యాన్ని లాగించెయ్యడం సరి కాదు. అర్ధవంతం గా ఉండాలి. అలాగే వేరొక చోట

"ప్రాసము ప్రకారం వేరగు నక్షరంబులన్ శృత్య రూప మంచు నిడ"

అన్నాడుదాని అర్ధం ఏమిటంటె.. బండి "ఱ" మామూలు "ర" పలకడానికి వొకే విధంగా ఉన్నయి కదా అని ప్రాస లో వాడడం సరి కాదు అని సున్నితం గా ప్రభోదించాడు. అలాగే పెద్దలు వాడారు కదా అని మనం వాడడం కూడ సబబు కాదు అని పరవస్తు

చిన్నయ సూరి
"ఆర్య వ్యవహారంబులు దౌష్ట్యంబులు గ్రాహ్యంబునగు" అన్నాడు.

క గుణింతం తీసుకుంటే....( యతి మైత్రి )

క, కా, కై, కౌ ల మధ్యన యతి మైత్రి ఉంది.(అ..ఆ.,,ఐ..,ఔ)

కి, కీ, కె, కే కృ కౄ ల మధ్యనా..(ఇ,,,ఈ..ఎ.,ఏ..ఋ..ౠ)

కు, కూ, కొ, కో. ల మధ్యనా మైత్రి చెల్లును.(ఉ..,ఊ...ఒ...ఓ)

(ఇదే రీతిగా మిగిలిన అన్ని హల్లులకు యతి మైత్రి చెల్లును)

ఈ క్రింది యతి మైత్రిని కూడా గమనించండి.

అచ్చులు

1. అ, ఆ, ఐ, ఔ,

2.ఇ, ఈ, ఎ, ఏ, ఋ, ౠ

3. ఉ, ఊ, ఒ, ఓ.....(ఏవరుసకావరుసలోని అక్షరముల నడుమ మాత్రమే యతి చెల్లును)

హల్లులు

4. క, ఖ, గ, ఘ

5.చ,ఛ,జ,ఝ, శ, ష, స.

6. ట, ఠ, డ ,ఢ

7, ప, ఫ,బ, భ, వ.

8.త, థ, ద, ధ

9-న,,,ణ.

10, ల, డ .,, ల..ళ ..

11.అ యి హ ..(ఏవరుస కావరుసలోని అక్షరముల నడుమ మాత్రమే యతి చెల్లును)

పైన ఉదహరించినవి కొన్ని ప్రధానమైన యతి మైత్రి చెల్లించ దగు అక్షరములు

పద్యరచనలో చేయకూడని దష దోషములు తెలుసుకుందాము

ఏ పద్యములు ఎలా వ్రాయాలో తెలుసుకోవడానికి ముందు పద్య రచనందు చేయకూడని దోషములు..,తెలుసుకుందాము..

పద్యరచన యందు సహజముగా వచ్చు దోషాలు 10 గుర్తించారు.మన పూర్వులు.,అవి ఈ క్రింది విధంగా ఉన్నాయి

1--గణ భంగము:

గురువు వ్రాయ వలసిన స్థానంలో లఘువు వ్రాసినా.. లఘువు బదులు గురువు వ్రాసినా ఈ గణ భంగమనే దోషం వస్తుంది.

2--యతి భంగము:

యతి స్థానము నందు యతి మైత్రికి సరిపోయే అక్షరం లేకపోయినా..యతికి  యతిమైత్రి సరిపోక పోయిన..యతి స్థానం మారినా.... అది యతి భంగముగా గుర్తించ వలెను.

3--సంశయము:

పద్య పాదాలలో అర్థం సరిగ్గా చెప్పలేకపోయినా.. అర్థం లో సంశయమున్నా.. సంశయ దోషము అంటారు

4--విసంధి:

సంధి చేయవలసిన చోట.. సంధి చేయకపోతే అది విసంధి దోషము అవుతుంది..తప్పనిసరిగా సంధి చేయవలెను.

( సందర్భాను సారముగా ఇక్కడ మనమో విషయం చర్చించు కుందాము  పద్యపాదముల నడుమ అచ్చులు వ్రాయకూడదు అంటారు సహజంగా  ఇదే కారణము...సంధి చేయవలసిన చోట తప్పనిసరిగా సంధి చేయాలి..సంధి పొసగని యెడల యడాగమ సంధినైనా చేయ వలెను. కావున పద్యరచనకు సంధుల పరిచ్ఛేదములో కూడా  కొంతమేరకైనా అవగాహన కలిగి ఉండాలి.ఉత్వ సంధి వంటి నిత్య సంధిని అసలు విస్మరించ రాదు)

5--పునరుక్తము:

ఒక శబ్దాన్ని మరల మరల ప్రయోగించడం, ఒకే అర్థం వచ్చే విధముగా ప్రయోగించకూడదు.

6--అపశబ్దము:

వ్యాకరణం తో సంబంధము లేకుండా...కుసంధులు, దుస్సంధి వైరి సమాసాలు  ఉపయోగించరాదు.

7. వ్యర్థము:

అనుగుణముగా లేని కూడని మాటలు వాడిన.. "వ్యర్థము" అనే దోషము కలుగుతుంది.

8-- అపక్రమము:

వరుస తప్పడమే అపక్రమము.

ఉదా:  బ్రహ్మ, విష్ణు, మహేశ్వరులు.. అంటూ.. లక్ష్మీ దేవి, సరస్వతీ దేవి, పార్వతీ దేవి అన రాదు...సరస్వతీ దేవి, లక్ష్మీ దేవి, పార్వతీ దేవి అని అనాలి.

9-- అపార్థము:

సరి అయిన అర్థము లేకుండా.. ప్రాస కోసమో.. యతి కోసమో శూన్య  పదాలు వాడ రాదు  వాడిన ఎడల  అపార్థ దోషమంటారు.

10. విరోధము: .

ప్రకృతి  విరుద్ధం గా వర్ణించ రాదు. ఉదా:  "విజయవాడ కనక దుర్గమ్మ పాదాల చెంత గోదావరి నదిలో స్నానమాచరించి" అనరాదు..(అక్కడ ప్రవహించేది కృష్ణమ్మ తల్లి కదా)

నిషిద్ధ గణము వాడుట:  కంద పద్యం లో.. జ గణం బేసి గణము గా వాడ రాదు కదా,,,6 వగణము తప్పనిసరిగా జ గణము,,లేదా నల గణము వ్రాయలికదా,,ఆవిధంగా వాడకుంటే అది నిషిద్ద గణం అవుతుంది.

పదచ్ఛేద భంగము: ద్విపద, మంజరీ ద్విపద లలో ఏ పాదమునకు ఆపాదము విడి విడివిడిగా వ్రాయలి రెండు పాదములు కలుప రాదు

కొన్ని ముఖ్య మైన పద్యాలను,,,వాటి నియమాలను చూద్దాము

పద్యాలు.,,,,వివరణ.........రకములు

పద్యాలు మన పెద్దలు 3విధాలుగా చెప్పారు.

1వృత్తములు ----అంటే చంపకమాల, ఉత్పలమాల, శార్దూలము, మత్తేభము, మత్తకోకిల మొదలైనవి.

2- జాతులు అంటే కందము, ద్విపద మొదలైనవి.

3- ఉప జాతులు..తేటగీతి, ఆటవెలది, సీసము.మొదలైనవి..,.

తరవాత పాఠములో,,,,కొన్ని ముఖ్యమైన పద్యాలు,,,,వాటి గణాలు.,,,,నియమ నిబంధనలను గురించి తెలుసు కుందాము.,,

,,,,,,,,,సశేషం.,,,,



# సమీక్ష-కళాభారతి

**- శ్రీమతి పద్మ మల్లెల**



From left to right: Mrs Priyanka Vempati, Ms Vanaja Dasika, Ms Shobhana Kambhammettu and Ms Sailaja Kambhammettu.

గత శనివారం అనగా 17 నవంబర్ న కళాభారతి వారి ఆధ్వర్యంలో జరిగిన కూచిపూడి నృత్య ప్రదర్శన ఆహుతులకు కనువిందు కలుగజేసింది. ఈ కార్యక్రమం నార్త్ సిడ్నీ లోని ఇండిపెండెంట్ ధియేటర్ లో జరిగింది. ఈ కార్యక్రమం లో భాగంగా ఇండియా నుంచి వచ్చిన ప్రియాంక వెంపటి, దశిక వనజ మరియు సిడ్నీ నివాసులయిన శైలజ కంభంమెట్టు, శోభన కంభంమెట్టు తమ చక్కని ప్రదర్శన తో చూపరులను ఆకట్టు కొన్నారు.

హంసధ్వని రాగంలోని గురుస్తుతి తో మొదలయిన నృత్యం ఆద్యంతం ఆసక్తి కరంగా సాగింది. ఇందు లో 5జాతుల క్లిష్టతరమైన జతులు చోటుచేసుకున్నాయి. శ్రీమేల్పుత్తూర్ నారాయణ భట్టు రచించిన నారాయణీయం లోని కొన్ని శ్లోకాలు మరియు అందరికీ చిరపరిచితమయిన సదా శివ బ్రహ్మేంద్ర కీర్తన 'మానస సంచరరే' కీర్తన ఇతివృత్తంగా సాగిన రెండవ నృత్యం లో ప్రియాంక, వనజ లు చాలా చక్కని అభినయ కౌశలాన్ని ప్రదర్శించారు.

దీని తదుపరి కర్ణాటక సంగీత పితామహుడిగా పేరొందిన పురందర దాసు గారి దేవర్నామా 'నారాయణా నిన్న' శైలజ కంభంమెట్టు గారి నృత్యాభినివేశానికి ప్రతీకగా నిలిచింది. తరువాత, తిరువాన్కూర్ మహారాజ శ్రీ స్వాతి తిరునాళ్ విరచిత 'పన్నగేంద్ర శయన' అనే రాగమాలికను శోభన కంభంమెట్టు చాలా రస రంజకంగా ప్రేక్షకులకు అందించడంలో కృతకృత్యులయ్యారు.

తరువాత ఒకరకంగా కార్యక్రమానికి ముఖ్య ఆకర్షణగా నిలిచి, కూచిపూడి నృత్యరీతికి అతి ముఖ్యమైన అంశమయినటువంటి శ్రీ నారాయణ తీర్థ తరంగం చోటు చేసుకుంది. దీనిని ఇండియా నుండి వచ్చిన కళాకారిణి ప్రియాంక అభినయించారు. ఇందులో ఒక పళ్ళెం మీద నిలబడి నర్తకి చేసిన నృత్యరీతి, జతుల గమనాలు ప్రేక్షకులను అబ్బుర పరిచాయి.

దీనికి తరువాత వనజ దశిక గారు ప్రదర్శించిన 'ఎన్నేరముమ్' అనే దేవగాంధారి రాగ కృతి తమిళ వాగ్గేయ కారులయిన శ్రీ గోపాలకృష్ణ
భారతి రచించిన 'నందనార్ చరిత్రం' అనే గేయ నాటిక లోనిది. ఈయన మనందరికీ తెలిసిన సంగీత త్రిమూర్తుల సమకాలీనులు. దీనిని భావయుక్తంగా ప్రదర్శించడంలో కళాకారిణి సఫలీకృతులయ్యారనటం లో ఎటువంటి సందేహం లేదు.

ఈ రకంగా కార్యక్రమం లో అన్ని భాషల రచనలకు సమాన న్యాయం చేకూరింది. ఇది కళాకారుల యొక్క పరిణితికి ప్రతీక అనటంలో ఎటువంటి సందేహం లేదు. ఇటువంటి చక్కని కార్యక్రమానికి చివరగా నలుగురు నర్తకీ మణులు కలిసి ప్రదర్శించిన భూపాల రాగ తిల్లాన మకుటాయమానంగా నిలిచింది. అనంతరం కార్యక్రమం పవమాన సుతుడు బట్టు అనే త్యాగరాజ కీర్తన తో ముగిసింది.

❖❖❖❖❖








❖❖❖❖❖



# ప్రపంచ సాహితీ సదస్సుల ఆవశ్యకత



ప్రపంచంలో ఏ మూలనున్నా తెలుగు భాష మాట్లాడేవారు శ్రావ్యమైన తెలుగు పాటగానీ గేయం గానీ పద్యం గానీ వినడానికి, కళ్ళారా ఒక మంచి తెలుగు నాటకం, చలనచిత్రం, ఒక వీధి బాగోతం, ఒక బుర్రకధ చూడాలని అనుకుంటారు. అందరికీ సాంస్కృతిక కార్యక్రమం నిర్వహించడానికి కాలము గానీ, తగిన వనరులు కానీ ఉండకపోవచ్చు. ఎవరైనా నిర్వహిస్తే అవకాశముంటే తప్పకుండా చూడాలని అనుకోవడం జరుగుతుంది. ఇది మన భాషే కాదు – ఏ మాతృ భాషకైనా వర్తిస్తుంది.

సాహితీ సదస్సుల నిర్వహణ ఎంతో వ్యయప్రయాసలతో కూడుకున్నది. ఈ సదస్సులు సాహిత్యంపై మక్కువ పెంచడానికి ఎక్కువ అవకాశం ఉంటుంది. అయితే ఎక్కువమంది సాహిత్యం అనగానే అది పూర్తిగా 12-16 శతాబ్దాల భాష వాడి అర్థం కాకుండా పోతుందేమోనన్న అనుమానం. ఎందుకంటే వ్యవహారిక భాషగా తెలుగు అందరికీ అనువుగా వుంటే ఉండవచ్చు కానీ గ్రాంధిక భాషగా చాలా తక్కువమందికి ఆసక్తి ఉంటుంది. తెలుగు సాహిత్యం రకరకాల వరవడులు త్రొక్కి గత వెయ్యేళ్ళుగా ఎన్నో ఆటుపోట్లను ఎదుర్కొని తన ఉనికిని కాపాడుకుంటూ కాలప్రవాహంలో అనుకూల సమయంలో పరుగులిడి ప్రతికూల సమయంలో కాలాన్నే ఎదొర్కొని సంయమనంతో తన ఉనికిని కాపాడుకుంటూ సుస్థిరమైన స్థానాన్ని పదిలపరచుకుంది.

ప్రపంచ సాహితీ సదస్సులు నిర్వహించబడిన ప్రాంతం, అక్కడి జీవన విధానం, ఆ ప్రాంతంలో నివసించే వారి యొక్క అభిరుచుల ప్రాతిపదికగా ఉండాలి. అక్కడివారు ఎక్కువమంది పాల్గొనడానికి అనువుగా వుంటే సదస్సు జయప్రదం అవడానికి ఎక్కువ అవకాశం ఉంటుంది. ఈ నెల 3, 4 తేదీల్లో మెల్బోర్న్ నగరంలో జరిగిన సాహితీ సదస్సు ఈ కోవకు చెందినదే. ఆస్ట్రేలియా మరియు న్యూ జిలాండ్ దేశాలలో నివసించే తెలుగువారి చరిత్ర ఇతివృత్తంగా సుమారు 100కి పైగా ఇక్కడి తెలుగువారు పాల్గొనడమే కాకుండా 25 మంది వక్తలు తమ ప్రసంగాలను వినిపించారు. రెండు రోజుల కార్యక్రమాల్లో వక్తలు మన పురోగతిని అందరితో పంచుకున్నారు. మన సాహిత్యాన్ని మననం చేసారు. మన కథనాలను వినిపించారు. మన కవితల మకరందాన్ని మేధోమథనం చేసారు. అవధానాన్ని ఔపోసన పట్టారు. మన పండుగులకు రక్తి కట్టించారు. భావితరాలకు బాట చూపించారు.

ఆస్ట్రేలియాలో డాలరు పుట్టకముందు మన చరిత్రకు శ్రీకారం చుట్టిన చరిత్రకారుల మధ్య మన చరిత్రను వ్రాసిన గ్రంధాన్ని అవిష్కరించుకున్నాము. న్యూ జిలాండ్ కి పడవలో రెండు నెలలు ప్రయాణం చేసి వచ్చిన డా.సొంటి గారిని గుర్తు చేసుకున్నాము. ఆస్ట్రేలియాలో 1963 లో వచ్చి ఈ సదస్సులో 'జీవిత సాఫల్య పురస్కారం' అందుకున్న శ్రీ దూర్వాసుల మూర్తిగారి గురించి

తెలుసుకున్నాము. ఈ రెండు దేశాల్లో తెలుగువారి పురోభివృద్ధి జరుగుతున్న తీరును ప్రస్తుతించుకున్నాము. వీటితో పాటు ఆస్ట్రేలియా పసిఫిక్ ప్రాంతంలో మన తెలుగువారు భాషా పరంగా, సాహిత్య పరంగా, భావితరాలకు వారు అందిస్తున్న సంస్కృతీ సాంప్రదాయాల గురించి కూలంకుషంగా తెలుసుకున్నాము. వారినుండి మనం అనుసరించవలసిన పద్ధతులు, అవలంభించవలసిన పద్ధతులను నేర్చుకున్నాము.

అయితే సాహితీ సదస్సు పూర్తీ అయిన తదుపరి స్ఫూర్తి పొంది ఈ సాహితీ కార్యక్రమాలు వివిధ రకాలుగా నిర్వహించుకోవడం ద్వారా భాషా ప్రేమికులందరూ తమయొక్క భాషా ప్రవీణతను పెంపొందించుకోవడం కాకుండా క్రొత్తగా వలస వచ్చిన భాషాభిమానులకు ఒక సమున్నతమైన వేదికను అందించిన వారౌతారు. భావితరాల వారికీ స్ఫూర్తిదాయకంగా నిలచి పరదేశంలో మన భాషా సంస్కృతుల ఔన్నత్యాన్ని చాటి చెప్పిన వారౌతారు. కడలి రండి భాషా ప్రేమికులారా! కదలిరండి సాహితీ సంరక్షకులారా!

అయితే సాహితీ సదస్సు పూర్తీ అయిన తదుపరి స్ఫూర్తి పొంది ఈ సాహితీ కార్యక్రమాలు వివిధ రకాలుగా నిర్వహించుకోవడం ద్వారా భాషా ప్రేమికులందరూ తమయొక్క భాషా ప్రవీణతను పెంపొందించుకోవడం కాకుండా క్రొత్తగా వలస వచ్చిన భాషాభిమానులకు ఒక సమున్నతమైన వేదికను అందించిన వారౌతారు. భావితరాల వారికీ స్ఫూర్తిదాయకంగా నిలచి పరదేశంలో మన భాషా సంస్కృతుల ఔన్నత్యాన్ని చాటి చెప్పిన వారౌతారు. కడలి రండి భాషా ప్రేమికులారా! కదలిరండి సాహితీ సంరక్షకులారా!

మల్లికేశ్వర రావు కొంచాడ


'తెలుగుమల్లి' వెబ్ పత్రిక సౌజన్యంతో

❖❖❖❖❖

www.indausimmigration.com
INDAUS IMMIGRATION
Immigration Professionals....Since 2003

❖❖❖❖❖





# మన తెలుగు సాహిత్యం ఒక అమృత భాండాగారం

- శ్రీమతి విజయ గొల్లపూడి, సిడ్నీ

మాతృదేవోభవ

పితృదేవోభవ

ఆచార్యదేవోభవ

అతిథిదేవోభవ

ఖండఖండాతరాలలో ఖ్యాతిగొన్న భరతఖండమిది

జగజగాల చరితపుటలలో పసిడివన్నె నొందియున్నది

ఈ ధరణి పుణ్యకారిణి గీతార్థసారబోధిని

మతము మతము మధ్యన మమతలతో వంతెన

భాష భాష నడుమన భావాలతో స్పందన

ఈ ధరణి ప్రేమచారిణి

నిస్వార్థ తత్వదాయిని

ఇచ్చోట జన్మనొందుట ఇది ఎంతో పుణ్యఫలమట

భారతదేశం విభిన్న జాతుల, సంస్కృతుల భాషల మేలు కలయిక. మొదట భారతీయులం. భాషాపరంగా మన తెలుగుమాతృభాషగా ఆవిర్భవించి తీయతీయని తెలుగు పదాలు విన్నపుడు, మాట్లాడినపుడు ఇంకా లోతుకు వెళ్ళి తేలిక తెలుగు పదాలనుంచి, కష్టమైన క్లిష్టమైన పదాలు నేర్చుకున్నపుడు, తెలుగు సాహిత్యంలో పద్యాలు, గద్యాలు, కాల్పనికలు, కథలు, నవలలు, వ్యాకరణం సాహిత్యంలో ప్రక్రియలు నేర్వగలిగి భాషపై పట్టు సాధించినపుడు అపుడు కదా మాతృమూర్తి రుణం తీర్చుకున్న ఆనందం. అమ్మ పడే ఆవేదన కన్నబిడ్డకి అర్థమయ్యేది.

భావాన్ని వ్యక్తపరచడానికి గోడలు తొలగినట్టు కదా!

సృష్టిలో అందరికన్నా, దేవతలకన్నా, పరమాత్మకన్నా కూడా ఉత్తమమైన స్థానంలో ఉండేది మాతృమూర్తి. ఆమె నవమాసాలు మోసి, నరకయాతన అనుభవించి శిశువుకు జన్మనిస్తుంది. కానీ అది ఆమెకు  పునర్జన్మ. ఐతే పొత్తిళ్ళల్లో శిశువును చూసుకున్న మరుక్షణమే ఆమె పడిన యాతనను మరచిపోయి అమందానంద కందళిత హృదయారవిందురాలవుతుంది. ఐతే ఆమెకు బాధ్యత అంతటితో తీరిపోదు. నిజానికి ఆమె బాధ్యత అక్కడినుంచే మొదలవుతుంది.

మాటరాని శిశువు యొక్కమూగ భాషను అర్థం చేసుకుని ఆకలి తీర్చడం, శిశువు నిద్రపోకుండా మారాం చేస్తుంటే బుజ్జగించి నిద్రపుచ్చడం - ఐతే ఇటువంటి పనులన్నీ ఈమె ఎలా చేయాలి? మాటలు రాని ఆ పసిపాపకు తను ఎలా దగ్గిరవ్వాలి? అదిగో అప్పుడే తన తెలుగు భాష గరిమ, తేటతేట తెలుగులో, సరళమైన భాషలో, గంభీరమైన భావాలను పొదిగిన సాహితీవేత్తల ఘనత మనకు అర్థమవుతుంది.

అలనాడు భగవంతుడు మానవుడిగా శ్రీరాముడై భూమిపై అవతరించి బాలుడిగా చందమామ కావాలి అని మారాం చేస్తుంటే అప్పుడు రాజైన దశరథుడు అద్దంలో చందమామను చూపించి గోరుముద్దలు తినిపించటం ఆ సన్నివేశాన్ని కళ్ళముందు

సాక్షాత్కరింప చేసే విధంగా మనకు పాటలు అందించారు వాగ్గేయకారులు.

పదకవితా పితా మహుడు అన్నమయ్య.

మరొకటి కూడా చూద్దాం. పసిపాప అన్నం తినటం లేదు. మారాం చేస్తోంది. బలవంతంగా పెట్టబోతే మంకు పట్టుబడుతోంది.

మరి మరిపించి, మురిపించి, బుజ్జగించాలంటే ఏం చేయాలి?

అదుగో అపుడే భక్తి తత్వాన్ని రంగరించి రచించిన అన్నమాచార్య కీర్తన

చందమామ రావో జాబిల్లి రావో

కుందనపు పైడికోర వెన్నపాలు తేవో

అన్న పాట మనకి అలవోకగా అందించందమామ రావో జాబిల్లి రావో

కుందనపు పైడికోర వెన్నపాలు తేవో

అన్న పాట మనకి అలవోకగా అందించారు.

మరి ఇప్పటికీ ఆధునిక యుగంలో నిదుర రాని పాపడికి జోలలూపుతూ పాడే పాట

జోఅచ్యుతానంద జోజో ముకుందా

రావే పరమానంద రామగోవిందా జోజో

చూసారా! ఇది లాలిపాట. కేవలం జోలపాట.

ఇది ఉగ్గుపాలతో మన హిందూ వైభవాన్ని, పరమాత్మ తత్వాన్ని పసిపాప మనసులోకి ప్రవేశపెట్టే ప్రయోగం ఎంత గొప్పది!

ఇక పసిపాపడు పెరిగి కొంత పెద్దవాడయ్యాడండి. మరి ఇప్పుడు మనం ఏమిటి? మన సంప్రదాయాలు ఏమిటి? మన పిల్లలు పెరిగి ఎలా పెద్దవ్వాలి.

ఏ మంచి బుద్ధులు నేర్చుకుని జగమెంతో ఘనకీర్తి కల తెలుగువాడవ్వాలి?

బంగారు పాపాయి బహుమతులు పొందాలి

పాపాయి చదవాలి మా మంచి చదువు

పలు సీమలకు పోయి తెలివిగల పాపాయి

కళలన్ని చూపించి ఘనకీర్తి పొందాలి

ఏదేశమేజాతి ఎవరింటిదీ పాప?

ఎవ్వరీ పాపాయి అని ఎల్లరడగాలి

బంగారు పాపాయి బహుమతులు పొందాలి పాపాయి చదవాలి మా మంచి చదువు

మంచాళ జగన్నాధరావు గారు అందించిన గీతాన్ని రసాలూరించే సాలూరిరాజేస్వరాలతో

లలితసంగీత మహారాజ్ఞి శ్రీమతి రావుబాలసరస్వతిగారు ఆలపించిన గీతం తెలుగువారికి

ఒక అమృతగుళిక.

కందుకూరి రామభద్రరావ

ఎంత చక్కనిదోయి ఈ తెలుగుతోట

ఎంత చల్లనిదోయి ఈ తోట పూలు

ఏ నందనము నుండి ఈ నారు తెచ్చిరో

ఏ స్వర్ణదీ జలము ఈ మడులకెత్తిరో

మన మహానుభావులైన తెలుగు కవులకు పాదాభివందనం చేసుకుంటూ వారి పద్యాలు, పాటలతో మంచివాళ్ళుగా తీర్చిదిద్దుకోవాలి అన్నదానికి ఈ గీతం ఒక చక్కని ఉదాహరణ.

అలనాడు పెద్దలు పెద్దవాళ్ళు దగ్గర కూర్చోబెట్టుకుని చెప్పిన నీతికథలు

విద్యాబుద్ధులు నేర్పడానికి, భావిపౌరులుగా, భాద్యతాయుతంగా సేవలు అందించడానికి విష్ణుశర్మ రాకుమారులకు అందించే పంచతంత్రం మిత్రలాభం, మిత్రభేదం, విగ్రహము, సంధి

అపరీక్షితకారిత్వము ఒకపని చేసేముందు దాని గురించి క్షుణ్ణంగా తెలుసుకోమని చెపుతుంది.

మిత్రలాభం మంచివారితో స్నేహం మేలు చేయటమే కాదు, బుద్ధిని వికసింపచేస్తుంది. జీవితకాలంలో మంచి మిత్రులను సంపాదించుకోవాలి. పావురాలు, వేటగాడు, హిరణ్యకుడు చిత్రగ్రీవుల ద్వారా మైత్రిబంధం ఒక మంచి మిత్రుని ద్వారా అపాయాన్ని ఎలా ఎదుర్కోవాలో నేర్పిస్తుంది.

నాణేనికి ఒకవైపు చూడటమే కాదు, రెండోవైపు కూడా చూసి జాగ్రత్తగా ఉండమనీ మిత్రభేదం చూపుతుంది.

ఆషాఢభూతి కథ  నమ్మకద్రోహులుంటారీ లోకంలో. కాబట్టి త్వరపడి ఎవరినీ నమ్మరాదు. తానొకటి తలిస్తే దైవమొకటి తలుస్తుంది. అనే నీతిని బోధిస్తుంది. దేహబలం కన్నా బుద్ధిబలం

ఎంత గొప్పదో సింహము కుందేలు కథ వివరిస్తుంది. ఇంకా ఒక అనుకోని పరిస్థితిలో శత్రువు ఎదురుగా

ఉన్నపుడు  అపాయాన్ని ఉపాయంతో గంభీరంగా ఎలా ఎదుర్కోవాలో మేకపోతు గాంభీర్యం కథ తెలియచేస్తుంది.

బుద్ధిబలం కలవారికి అసాధ్యమైనదేది ఉండదనీ అధైర్యపడకూడదనీ ఎంత చక్కగా చిట్టిచిట్టి కథలలో చెప్పారు. నవరసాలలో ఒకటైన హాస్యం కూడా ప్రతి మనిషికి కావాలి. హాస్యం తో కూడిన శతకాలు. హాస్యానికి సంబంధించి తెనాలిరామలింగడు మేకతోక పద్యం మన అందరికీ తెలుసు.  వచన సాహిత్యంలో మర్యాద, మన్నన, ఎవరితో ఎలా మెలగాలో తెలియచెప్పటానికి పిల్లలకు నిదర్శనాలు కథలరూపంలో మర్యాదరామన్న కథలు

జీవితంలో ఎటువంటి పరిస్థితులు ఎదురైనా సునాయాసంగా ఎలా ఎదుర్కోవాలో ఇవి ఒక్కసారైనా చదివితే చాలదా అండీ. ఇంక వేరే వ్యక్తిత్వ వికాస తరగతులు, management, personality development courses అని డబ్బు, సమయం వెచ్చించే అవసరమే లేదు.

ఇక తెలుగు సాహిత్యంలో మన తెలుగువారి వైభవాన్ని, ప్రత్యేకతను చాటే పద్యాలు, శతకాలు.

చాలామటుకు తెలుగుభాషలో శతకాలు స్వతంత్రాలే. దాదాపు ఐదువేలకు పైగా శతకాలు మనకు ఉన్నాయి. తెలుగు శతకాలలో ఎంతో విలక్షణత, వైవిధ్యం, విశిష్టత గోచరిస్తాయి.

భక్తి మార్గంలో పయనించడానికి భక్తి శతకాలు, నీతి శతకాలు చతుర్విధ పురుషార్ధ సిద్ధితో మానవజీవితాన్ని తీర్చి

దిద్దటానికికావలసిన ధర్మము, నీతిగా నడుచుకోవటానికి మంచి నడవడిక ఈ శతకాలద్వారా నేర్చుకోవచ్చు.
ఇక్కడ కవి తన సొంత అనుభవంతో చెప్పిన నీతి నేటికీ కూడా సమకాలీన పరిస్థితులకు అనుగుణంగా చక్కగా ఇమిడిపోతున్నాయిఅనడంలో సందేహం లేదు. సుమతీ శతకం, వేమనశతకం, భాస్కరశతకం

శ్రీరాముని దయచేతను
నారూఢిగ సకల జనులు, నౌరాయనగా
ధారాళమైన నీతులు
నోరూరంగ జవులుపుట్ట నుడిపెద సుమతీ

సుమతీ దశరథమహారాజు యొక్క పుత్రుడు శ్రీరాముడు మంచి బుద్ధిగలవాడు అతని దయచేత సర్వజనులు ఆశ్చర్యపడునట్లుగా, ఇంకను వినవలెనను కుతూహలము కలుగునట్లుగా నీతులు ఇంపుగా తెలిపెదను.
తెలుగు శతకాలు విలక్షణత, వైవిధ్యం, విశిష్టతను కలిగి తెలుగు సాహిత్యంలో ప్రత్యేకతను చాటుతున్నాయి.

ఇవన్నీ చిన్నప్పుడు మనం తెలుగు పాఠాలలో అభ్యసించి ఉంటాము. ఆ నీతులను యుక్తులను సందర్భానుసారంగా, కాలానికి తగ్గట్టుగా మన జీవితానికి అన్వయించుకోగలిగే నేర్పరితనం అలవడుతుంది.

ఇంక పెరిగి పెద్దవాళ్ళవుతున్నకొద్దీ పాఠశాలలో అధ్యాయాల వారీగా భగవద్గీత శ్లోకాలు పోటీలు పెట్టి శ్లోకం, తెలుగులో తాత్పర్యం విడమరచి తెలియచెప్పడం. భగవద్గీత ఆంతర్యాన్ని తెలిసుకుని జీవితంలో ఏ దశలో ఎలా ఉండాలి ఏది ధర్మం ఏది అధర్మం ఇవన్నీ ఆకళింపు చేసుకుంటే వ్యక్తిత్వ వికాసం, జన్మ సార్ధకత ఆ దశలోనే అబ్బితే అంతకన్నా అదృష్టం మరొకటి లేదు కదా.
ఒకే మాట, ఒకే బాణం, ఏకపత్నీవ్రతం, పితృవాక్యపరిపాలన, కర్తవ్యదీక్ష వీటన్నిటికీ మారుపేరైనటువంటి శ్రీరాముని చరితాన్ని పిల్లల బొమ్మల రామాయణ పుస్తకం ద్వారా చదివిస్తాము. అలాగే ప్రపంచానికి గీతను బోధించి మానవుడు ఎలా ఉండాలి, అహంకారం వల్ల ఎటువంటి పరిణామాలు సంభవిస్తాయి?
అహంకారాన్ని వదులుకోవాలి. నీ కర్తవ్యం ఆచరించడం నీ విధి. ఫలితాన్ని ఆశించకు. ఫలితం కోసం ఎదురుచూడకు.
సుఖదుఃఖాలను సమంగా స్వీకరించు. ఇవన్నీ నేర్చుకుంటాము.
తెలుగునాట భక్తిరస శతకాలలో దాశరధి శతకంచాలా ప్రశస్తమైనది.
దీనిని రచించిన మహా రామభక్తుడు కంచెర్ల గోపన్న రామదాసుగా పిలువబడి తెలుగులో కీర్తనలు తెలుగువారికి అందించారు.
ఎప్పుడైన మనసులో దిగులు, బెంగ ఆవరించినపుడు మనసులో ఈ కీర్తన తలవగానే అపారమైన ధైర్యం వచ్చేస్తుంది
అదేనండీ తక్కువేమి మనకు రాముడొక్కడుండు వరకు
మన భారత జాతిపితగాంధీ గారు కూడా తనలో చిన్నతనంలో కలిగిన పిరికితనం భయం అనే బలహీనతల్ని రామ నామం తో ఎదుర్కొన్నారు. చివరి శ్వాశ వదిలినపుడు కూడా హేరామ్ అని తలిచారు.
మనసులో కమ్ముకున్న అజ్ఞానపు పొరలను తొలగించు కోమంటూ మన అచ్చ తెలుగులో త్యాగరాజులవారు తెర తీయగరాదా అన్న కీర్తనలో తేటతెల్లంగా తెలియ చెప్పారు.
సమాజం లో అసమానతలను వేలెత్తి చూపుతూ ఝుండాలుడుండేటి సరి భూమి యొకటే మెండైన బ్రాహ్మణుడు మెట్టుభూమి

యొకటే తందనానా హి తందనానా పురే తందనానా భళా తందనానా

నిండార రాజు నిద్రించు నిద్రయు నొకటే అండనే బంటు నిద్ర అదియూ నొకటే. ఇలా తెలుగు సాహిత్యంలో పాటల రూపంలో భక్తి తత్పరత పెంపొందించుకోవడానికి మనకు అందించిన తీరు అపురూపం. మన పొరుగు రాష్ట్రంలో తమిళ సోదరులు మన భాషను నేర్చుకుని తెలుగుభాష ఔన్నత్యాన్ని గుర్తించగలగడానికి కారణం మన త్యాగరాజస్వామి అందించిన కీర్తనలే కదా. తానే ఒక మహానుభావుడైనా ఎంతో నిరాడంబరంగా తన గురువుగారిని, సాటి పండితులను ఉద్దేశించి ఎందరో మహానుభావులు అందరికీ వందనములు అంటూ వినమ్రంగా నమస్సులు తెలిపిన తీరు అద్వితీయం.

నేను ఆస్ట్రేలియా గడ్డ మీద అడుగిడినపుడు ఒకరకమైన బెరుకు, భయం. తెలుగుభాషని నేను పూర్తిగా వదిలిపెట్టాలా, నాలో కలిగే భావాలను వ్యక్తపరచలేనా అని ఒక బెంగ కలిగింది. పూవు, నవ్వు, కవిత, అక్షరాలతో మాటలు, పదాలు, పదాలతో పాటలు అల్లినపుడు, పాటలు పాడినపుడు అపుడు కదా మనసు ఆనందంతో ఉరకలేస్తుంది.

ఇక్కడ ఆస్ట్రేలియాలో చిన్నారులకు తెలుగు నేర్పమని నన్ను పిల్లల మధ్యకు ఆహ్వానించారు. పిల్లలు ఆంగ్లం ఉండగా మళ్ళీ తెలుగు అవసరం ఏముంది అని అడిగారు

తెలుగులో ఉన్న మాధుర్యాన్ని రుచి చూపించాను. ఎలాగంటే చిట్టి చిట్టి గేయాలు పెద్దబాలశిక్ష, చిన్నబాలశిక్ష అని రెండు ఉన్నాయి కదా అందులోంచి

సీతమ్మ వాకిట సిరిమల్లె చెట్టు

సిరిమల్లె చెట్టేమో విరగబూసింది

చెట్టు కదలకుండా కొమ్మ వంచండి

కొమ్మ విరగకుండా పూలు కోయండి

కోసిన పూలన్నీ దండ గుచ్చండి

ఇలా వాళ్ళ చేత చెప్పించాను. ఏ కళనున్నారో అపుడే సీతమ్మవాకిట్లో సినిమా కూడా వచ్చిందేమో చాలా ఇష్టంగా నేర్చుకున్నారు. ఇంకా వాళ్ళకి మన తెలుగుభాషలోని అక్షరాల గొప్పతనం గురించి వివరించాను. అ నుంచి అః అచ్చులు, క నుంచి ఱ వరకు వారిచేత ఉచ్చారణ దోషం లేకుండా ముఖ్యంగా ణ ళ కళ్ళు, కళ ఈ విధంగా అక్షరాలు స్పష్టంగా పలుకగలిగితే మన పండుగలలో శ్లోకాలు చక్కగా నేర్చుకోవచ్చు. మీకందరికీ సూపర్ మేన్ స్పైడర్ మాన్ తెలుసుగా. మరి మనకి రామాయణంలో హనుమంతుడు వాయువేగంతో ఎగురుకుంటూ కొండలు దాటుకుంటూ సంజీవని పర్వతాన్ని తెచ్చి లక్ష్మణున్ని బ్రతికించాడు. శ్రీరామ బంటు. ఇంకా తెలుగు సాహిత్యంలో బాపుగారి గీతకు రమణగారి గీతకు ప్రతిరూపం చిన్నారి బుడుగు కాదు పిడుగు చిన్నారుల చేత చదివించి నాటిక వేయించగా పెద్దల సంతోషం వర్ణనాతీతమే కదా.

పెద్దల విషయంలో మొక్కపాటి నరసింహరావుగారి బారిష్టర్ పార్వతీశం ఇంగ్లాండ్ యాత్ర ఇంకా ఇంకా లోతుకు వెడితే విశ్వనాథ వారి వేయి పడగలు జీవితంలో ఒక్కసారైనా చదివి సారాంశాన్ని గ్రహిస్తే అదే పదివేలు.

భాష మీద మక్కువ పెరిగి నరనరాలలో ఆవహించినపుడు ఒకసారి ఏమైందంటే నేను చిన్నారితో పిల్లల ఆసుపత్రికి వెడుతున్నపుడు ఇదేమిటి ఇక్కడ ఈ భవనంపై నా మాతృభాష తెలుగు అక్షరాలలో మొదటి అక్షరం అ ఎందుకు ఉంది అని చూస్తూ వెంటనే నా కెమెరా లో భద్రపరచుకున్నాను. ఇదిగో ఇదే ఆ చిత్రం. చూసారా అ లో గొప్పతనం పసిపాపడు మొదట పలికే మాట అమ్మ తల్లి తన బిడ్డను హత్తుకుని ఉంది పాశ్చాత్యుల భావన మన అ లో ఎంత చక్కగా ఒదిగి పోయిందో కదా. ఈ

విషయాన్ని, ఫోటోని సామాజిక మాధ్యమంలో పోస్ట్ చేయగా ఎంతో మంది విరివిగా ఆనందంగా వేరే మిత్రులతో షేర్ చేసుకుంటూ పంచుకున్నారు.



ఉన్న పది నిమిషాలు కాదండి మన తెలుగు సాహిత్యంలో మహామహులు అందించిన విషయాలు తెలుసుకోవటానికి ఎంత సమయమైనా వెచ్చించవచ్చండి. అందునా సాహితీ మిత్రులు కలిసి ఇష్టాగోష్టితో చర్చలు జరుగుతూ ఉంటే మనసులో పెల్లుబికి వచ్చే ఆనందానికి అవధులు ఉండవు. ఇదే ఆనందాన్ని మన భావితరానికి కూడా అందచేసిననాడు తెలుగు భాష, మన సాహిత్యసంపద తరగని ఆస్తి. సూర్యచంద్రులున్నంతవరకు తీపితీపి తెలుగు భాషామృతాన్ని ప్రతి తెలుగువారు ఆస్వాదిస్తూనే ఉండవచ్చు. మీతో సాహిత్యపరంగా నా ఆనందాన్ని పంచుకోవాలనుకుంటున్నాను.

ఈమధ్యనే శ్రీవాకాటి పాండురంగారావుగారి స్మారక దీపావళి జాగృతి కథల పోటీలో నేను రాసిన కథ జీవితమే సఫలం కు బహుమతి పొందటం, నా అభిమాన రచయిత్రుల మధ్య నా పేరును చూసుకోవటం  సంతోషాన్నిచ్చింది.

నేను తెలుగు భాష సేవలో భాగంగా నేను ప్రస్తుతం సిడ్నీ తెలుగు మాసపత్రిక వాహినికి సంపాదకురాలిగా ప్రతినెల వెబ్ ద్వారా వెలువరిస్తున్నాను. మీలో ఎవరైనా మీ రచనలు తప్పకుండా పంపవచ్చు. అలాగే వాహిని పత్రిక చదవటానికి sydneytelugu.org siteలో subscribe చేసుకోండి. ఇంకా తెలుగువన్ రేడియో లో ప్రతివారం తెలుగు కార్యక్రమాలు ప్రత్యక్షంగా చేస్తూ ఉంటాను.

సాహితీ ప్రియులు, సరస్వతీపుత్రుల మధ్య ఈ రోజు ప్రసంగించటానికి నాకు అవకాశమిచ్చినందుకు వినమ్రంగా వందనాలు తెలుపుతూ ముగిస్తున్నాను.- ఈ ప్రసంగం ఆరవ తెలుగు ప్రపంచ సాహితీసదస్సులో ఉపన్యసించిన ఒక అంశం

❖❖❖❖❖

# అమెరి"కారు" కూతలూ - కోతలూ

-శ్రీ వంగూరి చిట్టెన్ రాజు, హ్యూస్టన్, టెక్సస్

ఇండియానుంచి ఒక గొప్పాయన మా ఊరు వస్తున్నారని తెలియగానే, "నీ లాగే లెఖ్ఖకట్టలేనన్ని పుట్టిన రోజులు జరుపుకున్న నీ డొక్కు కారులో ఆయన్ని కూచోబెడితే పరువు పోతుంది కాబట్టి, నీకున్న అతికొద్ది స్నేహితులలో ఎవరినైనా బతిమాలి ఆ మూడు రోజుల పాటూ వాడుకోడానికి వాళ్ళ మాంఛి కారు పట్టుకురా, అంతే కానీ అర్జంటుగా కొత్త కారు కొనకు" అని క్వీన్ విక్టోరియా సలహా ఇచ్చింది. ఆవిడ "ఎడ్డెం" అంటే నేను "తెడ్డెం" అనే అలవాటు ఉన్న నేను మరీ విజృంభించి, ఎప్పటికైనా లక్జరీ కారు కొనుక్కోవాలనే నా చిరకాల కోరిక ఇప్పుడు తీర్చుకుందామనుకునీ, గూగుల్ లో లెక్సస్ వేన్ కోసం వెతికి మా ఇంటి దగ్గరే ఉన్న ఒక డీలర్ ని ఈ మెయిల్ లో పలకరించాను. ఆ మరుక్షణం నుంచీ ఈ మెయిల్స్ తో వారు నన్ను చితక్కొట్టి, క్షమించాలి..ఈ నాటి పరిభాషలో "ఇరగ్గొట్టి" నా ప్రాణం తియ్యడం మొదలు పెట్టారు. పది రోజుల తరువాత "ఇదిగో, ఎవడో లెక్సస్ వాడుట. ఫోన్ మీద ఉన్నాడు. నిన్నెందుకు పిలిస్తున్నాడూ? ఏమన్నా పిచ్చి పిచ్చి వేషాలు వేస్తున్నావా? " అంటూ క్వీన్ విక్టోరియా నా చేతులో పెట్టిన ఫోన్ అందుకున్నాను."

"నేనా, పిచ్చి వేషాలా, నెవర్" అని నీరసంగా మొహం ఎటువేపో తిప్పేసుకుని క్వీన్ విక్టోరియా ఇచ్చిన ఫోన్ అందుకుని "ఎవరు బాబూ?" అన్నాను.

"నేనే సార్, టెక్సస్ లెక్సస్ డీలర్ షిప్ నించి పిలుస్తున్నాను. సార్"

"నన్నెందుకు, ఆ మాటాకొస్తే అసలు నన్నే ఎందుకు పిలిచావు? ఈ సెల్ ఫోన్లు వచ్చాక మా ఇంటి ఫోన్ నెంబరు నాకే సరిగ్గా గుర్తు లేదే! నీ కెలా తెలిసింది నాయనా".

"భలే వారే, మా ప్రపంచ ప్రఖ్యాత లెక్సస్ కొనుక్కుందామని ఎంతో ఆసక్తితో మీరు ఈ మెయిల్ లో ఇచ్చారుగా, ఫోన్ నెంబరు కనుక్కోడం ఎంత సేపూ.?

"ఓహో, వెధవది. ఈ గూగుల్ గాడి ధర్మమా అని ఎక్కడా దాక్కోడానికి లేకుండా పోతోంది" అనుకుని, "ఇప్పుడు చాలా బిజీగా ఉన్నాను. ఐ యామ్ మేకింగ్ అరటికాయ వేపుడూ. రేపు ఆఫీసుకి పిలు, మాట్లాడదాం" అని ఫోన్ అర్జంటుగా పెట్టేశాను. "మళ్ళీ ఇంటికి పిల్చావో చంపేస్తాను" అనే టోను నా గొంతుకలో వాడికి వినిపించిందో లేదో తెలియదు.

"అరటి కాయ వేపుడు చేస్తున్నావా? ఇంటరెస్టింగ్! నేను వింటూండగా ఆ లెక్సస్ వాడితో మంతనాలాడే ధైర్యం లేదన మాట నీకు. గుడ్ బోయ్!" అని నాకిచ్చే టెంకి జల్ల కొంచెం సున్నితంగా ఇచ్చేసి తన ఉద్యోగానికి పారిపోయింది మా రాణీ నిశాచరిణి.

ఇన్నేళ్ళ అనుభవంలో అన్ని టెంకి జల్లలూ ఒకే చోట తగులును కానీ ఒకే లాగ మటుకు తగలవు అని నాకు తెలిసిన విషయమే! "సరేలే, ఏదో ఒకటి, కొత్త కారు కొంటే కొనుక్కో, ఏమీ అనునులే!" అని ఇప్పుడే చవి చూసిన ఈ తాజా వాయింపుకి టీకా, తాత్పర్యం, ప్రతి పదార్ధం. అదే దెబ్బ మరోలా తగిలి "గుర్తుందా, బడుద్దాయ్" అని ఆవిడ పారిపోతే, "రేపు సాయంత్రం ఇంటికొచ్చేటప్పుడు నాలుగు వంకాయలు, బెండకాయలూ, ఉల్లిపాయలూ పట్టుకుని రాకపోతే అయిందే నీ పని" అని ఆనాటి ప్రత్యేక వాయింపుకి అర్ధం అనమాట.

ఆ మర్నాడు మామూలుగా అమెరికా పద్ధతిలో తెల్లారగానే ఏదో కొంప మునిగినట్టుగా ఫోన్ మోగింది. ఆ లెక్సస్ గాడు మళ్ళీ తగులుకున్నాడేమో అని చికాకుగా ఫోన్ తీయగానే, ప్రపంచంలో ఎప్పుడూ జరగని విచిత్రం జరిగింది.

"ఇదిగో, ఖరీదైన కారు కొనుక్కోడానికి ఆ వెధవ నిక్కరూ, పొట్టి చేతుల చెత్త చొక్కా వేసుకుని అక్కడకి వెళ్ళకు. నిన్నూ, నీ డొక్కు కారునీ చూసి క్లీనర్ అనుకుంటారు. కొంచెం దర్జాగా వెళ్ళు. పాతిక వేలు దాటావో, నడ్డి మీద చంపేస్తాను." అని మా క్వీన్ విక్టోరియా ఉవాచ.

"ఓరి నాయనోయ్, మన జాతకం బావుంది. మొత్తానికి మహారాణీ గారి అనుమతి సంపాదించేశాం అనుకుని, నన్ను నేనే మెచ్చేసుకున్నాను. అంత కంటే ముఖ్యంగా నా బుర్ర టక, టకా పని చేసేసి, కిందటి నెల కథలో కాంగ్ గాడిస్తాన్న పదీ, క్వీన్ గారు ఇప్పుడే గ్రాంట్ చేసిన పాతికా కలిపితే, ముప్పై ఐదు వేల డాలర్లు జమ అయిపోయాయి కదా, ఇక మనకి లెక్సస్ మహా దశ వచ్చేసినట్టే అనుకున్నాను. వెనువెంటనే, పదేళ్ళ నాటి ఎర్రటి కంఠలంగోటీ..అంటే నెక్ టై అనమాట...కట్టుకుని పూర్తి సైజు పంట్లాం, పొడుగు చేతుల చొక్కా వేసుకుని, దర్జాగా లెక్సస్ వారి దగ్గరకి వెళ్ళాను.

లాబీలోకి వెళ్ళగానే నా కంటే పొట్టిగా, సరిగ్గా నాలాటిదే కానీ, సరికొత్తదైన ఎర్రటి కంఠలంగోటీ కట్టుకుని "హాయ్, నేను మీకు సహాయం చెయ్యగలనా? అన్నాడు. "అరే! చావో కాంగ్ ఆఫ్ హాంగ్ కాంగ్ బేంక్ గాడు ఇక్కడికి ఎలా వచ్చాడూ?" అని నేను ఆశ్చర్యపోతూండగా "మై నేమ్ ఈజ్ హాం ఫట్" అన్నాడు ఈ మానవుడు. "నేనే నిన్న సాయంత్రం నీతో మాట్లాడాను. ఇక్కడికి వచ్చినందుకు నా ధన్యవాదాలు సార్" అని చెయ్యి చాపాడు.

ఆహా, అమెరికాలో చైనీయులే "ఎందెందు వెదికిన అందందే గలరు" అనవలసిన అవతారపురుషులు కదా అనుకుని యస్వీ రంగారావు సైజులో సగం ఉన్న ఈ హాం ఫట్ అనబడే లెక్సస్ సేల్స్ మనిషి ఎదురుగుండా ఉన్న కుర్చీలో చతికిల పడ్డాను. అమెరికాలో కారు అమ్మి లాభాలు చేసుకునే వాడు కూర్చునే కుర్చీ భోజరాజు సింహాసనంలా ఉంటుంది, డబ్బిచ్చి కారు కొనుక్కునే మనల్ని కూచోబెట్టే కుర్చీ కాకినాడలో మా ఆస్థాన మంగలి ప్రొ. వీర్రాజు "ఇక్కడ అందముగా క్షవరము చేయబడును" అనే షాపులో కీచు, కీచు మంటూ అరుచుకుంటూ గిర్రున గుండ్రంగా తిరిగే టైపులో ఉంది.

"మీదీ పాకిస్తానేనా?" ఇది హాం ఫట్ గాడి మొదటి ఉవాచ.

నన్ను చూసి అప్పుడప్పుడు కొంతమంది స్పానిష్ భాషలో మాట్లాడితే చిరు కోపం వచ్చేది కానీ, నా జన్మలో నాకు ఇంత అవమానం ఎప్పుడు జరగ లేదు. లేకపోతే, నా అంతటి తూ.గో జిల్లా అగ్రకుల సంజాతుణ్ణి పట్టుకుని, ఆఫ్టరాల్ ఒక పాకిస్తానీ అనుకుంటాడా ఈ ఫట్ గాడూ?

పైగా, "కిందటి వారమే బరాక్ మహమ్మద్ హుస్సేన్ నా దగ్గర పెద్ద కారు కొనుక్కున్నాడు. నాకు మంచి కష్టమర్. అతను నీకు తెలుసా" అని హాం ఫట్ గాడి సకిలింపు విని ఇంకా ఒళ్ళు మండి, ఆ మంట భరించ లేక, కట్టుకున్న ఎర్ర కంఠ లంగోటీ వాడి ఎదురుగుండానే విప్పేసి "ఉద్ధరించావ్, ఈ హుస్సేనులూ, గిస్సేనులూ లాటి నీ కష్టమర్లు నాకు తెలియదు. ఐ యామ్ ఫ్రం ఆంధ్రా. ఈ లెక్సస్ కార్లు ఉన్న నాకు తెలిసిన వాళ్ళందరూ చౌదరీస్ అండ్ రెడ్డీస్ ఓన్లీ, అవర్ శాస్త్రీస్ అండ్ శర్మాస్ డాడ్జ్ మరియు ఫోర్డ్ కార్లే కొనుక్కుంటారు" అని అని మా మిత్రబృందంలో ఉన్న "కారు" అలవాట్లు అనుకోకుండా వాడికి కోపంలో చెప్పేశాను. నేను అనుకున్నట్టుగానే, నేనేమన్నానో వాడికి అక్షరం ముక్క కూడా అర్థం అవలేదని వాడిపోయిన వాడి మొహం చూసి ప్రతీకారం తీర్చుకున్నాను.

"సారీ సార్, యూ ఆల్ లుక్ ఎలైక్" అంటూ వెధవ మొహం పెట్టి, "మీకు మామూలు కారా, యెస్యూవీనా, లేక పెద్ద వేనే కావాలా?" అని కంప్యూటర్ మీటలు ఎడా, పెడా నొక్కడం మొదలు పెట్టాడు.

నాకు ఇంకా ఒళ్ళు మండి "మా కంటే మీరే ఎక్కువ లుక్ ఎలైక్. వై బికాజ్, మీలో ఆడా, మగా కూడా ఒక్కలాగే ఉందురు. ఒకే హైట్ లో కూడా ఉందురు. మా బేంకు తాలూకు కాంగ్ చావోకీ నీకూ ఉన్న తేడా నాకు తెలిసి చావడం లేదు." అని నా మనసులో మాట చెప్పేశాను.

"అఫ్ కోర్స్. కాంగ్ చావో నాకు కజిన్ బ్రదరే. అతనే నాకు నీ ఇంటి ఫోన్ నెంబరూ, నువ్వు కారు కొనుక్కోవడానికి అప్పు కావాలని అడిగావనీ చెప్పాడు. మీరు డాడ్జ్ బదులు లెక్సస్ కొనుక్కోడానికి వచ్చినందుకు నా ఆశ్చర్యపూరిత ధన్యవాదాలు. సారీ, అయామ్ జస్ట్ కిడ్డింగ్. మీ వయసుకి తగ్గ లెక్సస్ ఇక్కడ తప్పకుండా కొనుక్కోగలరు" అన్నాడు వాడి ట్రేడ్ మార్క్ అయిన వియత్నాం వెకిలి నవ్వు నవ్వుతూ.

అది విని "వెధవ కిడ్డింగూ, వీడూనూ, మన ఆర్థిక రహస్యమూ, వయస్సు రహస్యమూ ఇప్పుడు ఇటు హవాయ్ నుంచి జపాన్, చైనా, వియత్నాంల మీదుగా అటు హాంగ్ కాంగ్ దాకా తెలిసిపోయిందే అని కించిత్తు విచారం కలిగి, నేను కూడా తెలుగు సినిమా కమేడియన్ల తాలూకు బ్రాండ్ వెకిలి నవ్వు నవ్వాను.

తదుపరి కార్యక్రమం ఏమిటంటే, ఈ వీరుడు వాడి కంప్యూటర్ లో ఎన్ని రకాల, రంగురంగుల వాహనాలు ఎన్నెన్ని ఉన్నాయో నాకు చూపించుట, నేను అవేమీ చూడకుండా, హాం ఫట్ గాడు అసలు చూడకుండా వక్ర దృష్టితో కారు ఖరీదులన్నీ చూశేశాను. అవి చూడగానే, ఆ డాలర్ల వేడికి నా పొడుగు చేతుల చొక్కా కూడా పూర్తిగా విప్పి అవతల పారేసి, చిన్నప్పుడు మా కాకినాడలో మామిడి చెట్టు కింద చెడ్డీతో మాత్రమే కూచున్నట్టు పొజిషన్ మారుద్దామని, నా చొక్కా బొత్తాల మీద చెయ్యి వెయ్యగానే హాం ఫట్ గాడు నన్ను తీవ్రంగా వారించి, కంప్యూటర్ స్క్రీను నాకు కనపడకుండా పక్కకి తిప్పేశాడు.

"ఎనీ లెక్సస్ ఫర్ టెన్ థౌజెండ్? అని నేను నా బోణీ బేరం చెప్పగానే, ఫట్ గారు ఫాట్ మని లేచి నిలబడ్డాడు. అమెరికా రూలు ప్రకారం భోజరాజు సింహాసనం వారు లేచి నుంచుంటే మంగలి కుర్చీ వారితో వారి సమావేశం పూర్తి అయిందనీ, ఇక వారు కూడా లేచి బయటకి వెళ్ళొచ్చుననీ అర్థం. అలాటి వెర్రి మొర్రి సూచనలకి పడేవాణ్ణి కాదు కాబట్టి, నేను అరంగుళం కూడా కుర్చీలోంచి కదల లేదు.

ఇక వాడు నుంచునే ఏడుపు మొహం పెట్టి "మా దగ్గరే కాదు, అమెరికా మొత్తం మీద ఏ ఊళ్ళోనూ పది వేల డాలర్లకి కొత్త లెక్సస్ కారు దొరకదు సార్. కావాలంటే ఇప్పుడు మీరు ఇక్కడకి వచ్చిన కారులా లక్ష మైళ్ళు తిరిగేసిన పదేళ్ళ క్రితం మోడెల్ దొరకవచ్చును. చూడమంటారా?" అన్నాడు.

"అక్కర్లేదు హాం ఫట్టూ, అది నాకు తెలుసులే! ముప్పై, నలభై వేల డాలర్ల రేటులో ఏమన్నా ఉన్నాయేమో చూడు" అనగానే వాడి పిల్లి కళ్ళలో పెళ్ళి కళ వచ్చేసింది. ఏడుపు మొహం తుడిచేసుకుని, ముసి, ముసి నవ్వులు నవ్వుతూ ధపీమని కుర్చీలో చతికిల పడిపోయి, మళ్ళీ కిచ, కిచలాడడం మొదలు పెట్టాడు.

ఇంతలో ఏదో కొంప ములిగినట్టుగా నా సెల్ ఫోన్ మోగింది. అప్పుడు ప్రపంచంలో ఎప్పుడూ జరగని విచిత్రం మళ్ళీ జరిగింది.

"ఇంకా ఆ లెక్సస్ వాడి దగ్గరే ఉన్నావా?" మా ఆవిడ ప్రశ్న.

"అవుననుకో, కానీ నేను లెక్సస్ డీలర్ దగ్గర ఉన్నట్టు నీకెలా తెలుసూ?" అన్నాను ఏమనాలో తెలియక.

"గుడ్, అక్కడే ఉండు. నేను ఒక అరగంటలో వస్తాను. ఈ లోపుగా ఎక్కడా సంతకాలు పెట్టకు, మై డియర్ హస్బెండూ." అని ఫోన్ పెట్టేసింది మా ఆవిడ.

అప్పుడు నా గుండెకి ఆగిపోవాలో, ఇంకా స్పీడుగా కొట్టుకు చావాలో తెలియ లేదు. అవతల చావోతో మంతనాలాడుతున్న ఫట్ గాడు సాక్షాత్తూ మా ఆవిడే రంగ ప్రవేశం చేస్తోందని తెలియగానే మరింత ఆనందపడ్డాడు. ఎందుకంటేటా, పాకిస్తానీ వాళ్ళు భర్త కంట్రోల్ లో ఉంటారుట. భారతీయులందరూ భార్యా విధేయులుట. అందు వలన నేనుంటే టైమ్ వేస్ట్ అనీ పవిత్ర భారత నారీమణి అయిన మా ఆవిడే ఉంటే, కారు అమ్మే డీలు గేరంటీగా కుదురుతుందని వాడి నమ్మకంట. ఆ మాట ఫట్ గాడే చెప్పాడు, నేను అడక్కుండానే.

సరిగ్గా అరగంటలో మహారాణీ గారి లెక్సస్ వారి అంతఃపురం ప్రవేశం. అంతఃపురం అని ఎందుకు అనవలసి వచ్చిందంటే, లెక్సస్ వారి షో రూమ్ అలాగే పైన ఎక్కడో ఆకాశంలో, పెద్ద పెద్ద షాండిలియర్లూ, ఒక్కొక్క దాంట్లోనూ వందలకొద్దీ వెయ్యి వాట్ల బల్బులూ, క్రింద నేల మీద తళ, తళ లాడుతూ పాతిక కార్లూ, కొన్ని వందల మంది కారు కొనుక్కునే వాళ్ళు వచ్చేస్తున్నారని మనల్ని భ్రమ పెట్టడానికి యాభై గదులూ, కంప్యూటర్లూ, టీవీలూ, పక్కనే ఫ్రీగా కాఫీలూ, బిస్కత్తులూ, పెద్ద పని ఉన్నట్టుగా అటూ, ఇటూ కాగితాలు పట్టుకుని తిరుగుతూ లోపలికి ఎవరు అడుగుపెడతారా, వాళ్ళని రపీమని తగులుకుందామని ఆతృతగా చూసే అన్ని రంగుల అమ్మకం దార్లూ మొదలైన హంగులన్నీ ఉంటాయన మాట. తీరా పరికించి చూస్తే లింగు, లింగు మంటూ నా లాటి ఒకరో, ఇద్దరే కష్టమర్లే ఉంటారు. మిగిలిన హడావుడి అంతా హుళక్కే! అందు వలనే, మా ఆవిడ ఆ అంతఃపురం లాబీలో అడుగుపెట్టగానే, అర డజను సేల్స్ గాళ్ళు ఆవిడని వాటేసుకోవాలని ప్రయత్నం చేశారు కానీ, ఆవిడ అతి లాఘువంగా తప్పించుకుని, నేను ఉన్న హాం ఫట్ గదిలోకి దూసుకు వచ్చేసింది. ఆ దూకుడికి ఫట్ గాడు మళ్ళీ ఫట్ మని లేచినుంచుని అభివాదం చేశాడు. ఆ క్షణం నుంచి వాడు నాకేసి చూస్తే ఒట్టు.

ఆ తరువాత అరగంటా అమెరికా ఆంధ్రా హస్బెండు అనుభవించేదే కానీ అందరికీ చెప్పేది కాదు. నేను కాబట్టి ఇలా బయట పడిపోతున్నాను.

మొదటి ఐదు నిమిషాలలో హాం ఫట్ గారు ఒక తెల్లటి లెక్సస్ వేన్..అనగా పెద్ద కారు... బొమ్మ కంప్యూటర్ లో చూపించుటా, దాని గొప్పతనం వివరించుటా జరిగాయి.

"ఇంతకీ ఎంతా?" అని అడిగింది మహారాణీ.

"ఇవాళే, ఈ కారు స్పెషల్ సేల్ లోకి వచ్చింది. నిన్న అయితే అరవై రెండూ, రేపు అయితే డభై రెండూ, ఇప్పుడే కొనుక్కుంటే, యాభై రెండు వేలు" అంటూ పక్కనే ఉన్న ప్రింటర్ నుంచి సేల్స్ ఒప్పందం మా ఆవిడకి చూపించాడు వాడు. వాడి చేతిలో మూత తీసేసిన పెన్ను కూడా రెడీగా ఉంది.

అప్పుడు మా ఆవిడ మొహం అదోలా పెట్టి "లే, లే, అలా వెర్రి మొహం వేసుకుని కూచోకు" అని చిన్న సైజు సున్నితమైన టెంకి జల్ల తగిలించి కుర్చీలోంచి లేచింది. ఇక్కడ దెబ్బ తిన్నవాణ్ణి నేను కదా! ఈ ఫట్ గాడు వెర్రి మొహం ఎందుకు పెట్టాడో నాకు అంతుపట్ట లేదు. అటువంటి మొహం పెట్టే హక్కు నాదే కదా!

పైగా, "కూచోండి, కూచోండి" అని ఆ కాగితం మళ్ళీ బల్ల మీద పెట్టి, యాభై రెండు వేల మీద అడ్డంగా ఒక గీత గీసి, కొట్టి పారేసి, దాని కిందనే మరొక ఒక గీత గీసి, "ఇదిగో, ఇక్కడ మీరు ఈ కారు ఎంతకి కొంటారో రాసి, సంతకం పెట్టండి." నేను మా బాస్ ని అడిగొస్తాను" అని బతిమాలాడు.

"సరే" అని వాడి చేతిలో పెన్ను లాక్కుని, అక్కడ మా ఆవిడ ఒక అంకె వేసింది. అది చూసి నాకు చెమట్లు పట్టాయి. ఫట్ గాడు లేచి నుంచుని, పై ప్రాణాలు పైనే పోయినట్టుగా మొహం పేలవంగా పాండురాజు రంగులోకి మారిపోయి, "సగం రేటుకంటే తక్కువ అయిన తమరి ఈ ప్రతిపాదన మా బాస్ కి చూపిస్తే, నా ఉద్యోగం పోయి తీరును." అని మళ్ళీ చతికిల పడిపోయాడు. ఆవిడ వేసిన సంఖ్య అక్షరాలా పాతిక వేల డాలర్లు మాత్రమే...అది కూడా, టేక్సూ, కారు టైటిలు ఖర్చులూ అన్నీ కలిపిన డ్రైవ్ ఔట్ ఖరీదుట.

ఆ పిమ్మట వాడు తెల్ల కారు, నల్ల కారు, గాడిద రంగు కారు, కోతి మార్కు రెండు మూడు రంగుల కార్లూ మొదలైనవి అనేకం చూపిస్తూ, ఒక్కొక్కదానికీ వెయ్యేసి డాలర్లు తగ్గించుకుంటూ వచ్చుటా, క్వీన్ విక్టోరియా గారు అదే సంఖ్య వేసి, పొట్టి సంతకం పెట్టుటా, ప్రతీ సారీ ఫట్ గాడు లేచి నుంచుని, మళ్ళీ పాండురాజులా మారిపోయి, చతికిలపడుటా అరగంటలో అనేక సార్లు జరిగింది. నాకేమో ఆ ఎయిర్ కండిషన్డ్ గదిలో కూడా నాలుగు గేలన్ల చెమట పట్టుటా, అంత శరీర వ్యాయామం చేసిన ఫట్ గాడి కొలెస్ట్రరాలు అరవై పాయింట్లు పడిపోవుటా జరిగాయి. ఇక్కడ గమనించ వలసిన విషయం ఏమిటంటే, నాకు

చెమటలు పట్టుటకు కారణం, ఆ ఫట్ గాడు కుర్చీలోంచి లేచి నప్పుడల్లా, పైగా ఆ వెధవ మర్యాదపూర్వకంగా మా మహారాణీని వదిలేసి, నా మీద చెయ్యి చేసుకుంటాడేమో అని భయం వేసింది అని గమనించగలరు.

ఆఖరి సారి లేచినప్పుడు హాం ఫట్ గాడి వణుకుతున్న చెయ్యి చూసినప్పుడు ఈ సారి దెబ్బలు ఖాయం అనుకుని నేను ఠపీమని రెండడుగులు వెనక్కి వేసి, కుర్చీతో సహా అది ఆనుకుని ఉన్న గోడని తీవ్రంగా పలకరించి, నా తల వెనకాల భాగాన్ని రుద్దుకుంటూ ఉండగా, వాడు అదేమీ పట్టించుకోకుండా, "సరే, ముప్పై ఐదు వేల కారు పాతిక వేలకి అమ్మడానికి మా బాస్ ఒప్పుకుంటాడేమో కనుక్కుంటాను. మీ మొండితనానికి శిరస్సు వంచి పాదాభివందనం చేస్తున్నాను" అనగా "హేట్స్ ఆఫ్" అని ఇంగ్లీషు పద్ధతిలో చెప్పి వాడి బాస్ దగ్గరకి వెళ్ళాడు.

అదే మనకీ అమెరికా వాళ్ళకీ తేడా. అమెరికా వాళ్ళేమో మనకి టోపీ పెట్టడానికి వాళ్ళ టోపీ తీసేస్తారు. ఆంధ్రా వాళ్ళేమో అదే పనికి, కాళ్ళ మీద పడతారు.

పది నిమిషాల తరవాత, ఫట్ గారి బాస్ గారు...అసలు, సిసలు అమెరికా దొర గారు మా గదిలోకి విచ్చేశారు. ఆయన ఫట్ గారూ, నేనూ, క్వీన్ విక్టోరియా గారి అందరి ఎత్తులూ కలిపిన దానికంటే ఎత్తుగా ఉన్నారు. ఆయన వెనకాల ఎక్కడో పాదాభివందనం చేస్తూ మా వియత్నాం వీరుడు ఉన్నాడు.

"అసలు ఇలా బేరమాడే ఆవిడ ఎలా ఉంటుందో అని చూద్దామని వచ్చాను" అన్నాడు జాన్ హేరింగ్టన్ అనే ఆ దొర గారు. నేను ఖచ్చితంగా ఊహించినట్టుగానే రాణీ గారి దర్జా ముందు, ధాటీ ముందు అంతటి తెల్లవాడూ తెల్ల మొహం వేశాడు. మొత్తానికి అటు చేసీ, ఇటు చేసీ ముప్పై ఐదు వేల దగ్గర బేరం కుదిరింది.

"ఆ కారుకి నాలుగు టైర్లూ ఉన్నాయో లేదో, స్టీరింగూ అవీ విడిగా కొనుక్కోవాలేమో, రంగేమో గొంగళీ పురుగులా ఉంది" అని నేను ధైర్యం తెచ్చుకుని నసిగాను. గత అరగంట నుంచీ నేను అక్కడ నిమిత్తమాత్రుణ్ణే! నా పాత్ర అల్లా తెలుగు పౌరాణికం సినిమాలో ఉంటే, గింటే అర డైలాగు మాత్రమే ఉండే నకులుడు, సహదేవుడూ, దుర్యోధనుడి తొంభై తొమ్మిదో తమ్ముడూ, ద్వారపాలకుడూ లాటిదే! కెమేరా నాకేసి లేనే లేదు.

"ఇంతకీ కేష్ బేక్ ఎలా ఇస్తారూ? చెక్కా, కేషా?" అడిగింది క్వీన్ విక్టోరియా జాన్ మరియు ఫట్ గారిని. సరిగ్గా నాలాగే వాళ్ళకి కూడా మా ఆవిడ ఉవాచ కొంచెం కూడా తలకెక్క లేదు. పైగా ఆవిడ తన చెక్కు బుక్కు పర్సు లోంచి బయటకు తీయడం చూసి మరీ డంగయిపోయారు.

"కేష్ బేకా? అదేమిటీ?" ఫట్ గారు జాన్ కేసీ, జాన్ గారు ఫట్ కేసీ, ఇద్దరూ నిస్సహాయంగా నా కేసి కెమేరా తిప్పారు.

"అవును మరి. నిన్నటి పేపర్లో మీరేగా "ఇవాళ సాయంత్రం ఐదు లోపుగా ఏ లెక్సస్ కారు కొనుక్కున్నా పది వేల డాలర్లు కేష్ బేక్ అని పెద్ద అక్షరాలతో వేసిన మీ ప్రకటన చూశాను. కావాలంటే, ఇదిగో కాపీ" అని తన భూతం లాంటి పర్సు లోంచి ఒక పేపర్ కటింగ్ తీసి వాళ్ళ ముందు విసిరింది మా మహారాణీ.

అప్పుడు జాన్ గారు మళ్ళీ నన్నూ, హాం ఫట్ నీ, అంతకంటే ముఖ్యంగా మా ఆవిడనీ చూసిన చూపు ఈ జన్మలో మర్చిపోలేను. ఎందుకంటే, అప్పటికే వాడు అమ్మకం పేపర్ల మీద సంతకం పెట్టేశాడు. తన సంతకాలు పెట్టే ముందు పడింది ఈ కేష్ బేక్ అనే అసలు బ్రహ్మాస్త్రం వేసింది క్వీన్ విక్టోరియా!. దీన్ని వాడుకున్నవాళ్ళెవరూ ఇప్పటి దాకా నాకు అమెరికాలో తెలియదు.

"దేనికైనా ముందు ప్రణాళిక ఉండాలోయ్, వెర్రి హస్బెండూ? నేను లేకపోతే, లెక్ససూ లేదు, గాడిద గుడ్డూ లేదు. అండర్ స్టాండ్?" అని మా సరికొత్త లెక్సస్ వేన్ ని బయట రోడ్డు మీదకి అత్యంత లాఘువంగా తీసుకొచ్చింది క్వీన్ విక్టోరియా, నేను చేసిన పెద్ద పొరపాటల్లా, క్లీనర్ లాగా నిక్కరూ, పొట్టి చేతుల చొక్కా వేసుకోకుండా ఉండడమే!

❖❖❖❖❖

# క్రిస్మస్ సందేశము

-నీతిక నాయుడు, సిడ్నీ



క్రిస్మస్ పండుగ కాదు, మహా పండుగ:

క్రిస్మస్ ఆకస్మిక సంభవం కాదు. క్రిస్మస్ దేవుని అనాధి సంకల్పం. యేసు క్రీస్తు జన్మ ద్వారా మానవ లోకంలోని కలవరం కళ్యాణంగా మారింది. క్రిస్మస్ అంటే దేవుడు మానవుడు అయిన రోజు. దేవుడు నిత్యత్వం నుండి కాలం లోనికి అడుగిడిన మంచి రోజు. దేవుని చిత్తం సిద్ధించిన రోజు. రక్షణ ప్రణాళిక రూపు దిద్దుకొన్న మంచి రోజు.

క్రిస్మస్, పండుగ మాత్రమే కాదు, మహా పండుగ. మహా దేవుడైన యేసు క్రీస్తు ప్రభువు ఆవిర్భవించిన శుభదినం. యేసు క్రీస్తు దేవుడు మాత్రమే కాదు, ఆయన మహా దేవుడు. ఆయనే మన రక్షకుడు అయిన యేసు క్రీస్తు అని బైబిల్ గ్రంధం సెలవిస్తుంది. ప్రపంచ జనాభాలో క్రైస్తవులు అధిక సంఖ్యాకులు. వీరు అందరు భక్తి భావాలతో జరిగించుకొనే అతి పెద్ద పండుగ, క్రిస్మస్ పండుగ.

క్రిస్మస్ ఆనందము కాదు, మహా ఆనందం:

వారు ఆ నక్షత్రము చుచి అత్యానంద భరితులై ఇంటిలోనికి వచ్చి తల్లి అయిన మరియను ఆ శిశువును చూచి సాగిలపడి ఆయనను పూజించి తమ పెట్టెలు విప్పి బంగారమును, సాంబ్రాణిని, బోళమును కానుకలుగా ఆయనకు సమర్పించిరి. తూర్పు దేశపు జ్ఞానులు బాల యేసును చూచి అత్యానంద భరితులు అయ్యారు.

క్రిస్మస్ సంతోషము కాదు మహా సంతోషము:

ఇదిగో ప్రజలందరికి కలగబోవు మహా సంతోషకరమైన సువర్తమానము నేను మీకు తెలియ చేయుచున్నాను అని స్వర్గ లోక దూతలు భూమిపై గానం చేసారు. ఇది ఒక్కరి గానం కాదు. గొప్ప సైన్య సమూహ గానం. పరలోకము నుండి భూమి మీదకు వచ్చి గానం చేసారు. వీరాలపించిన మధుర గానంలో ప్రజల అందరికి కలుగబోవు మహా సంతోష కరమైన సువార్త మానము అని పాడారు. యేసు క్రీస్తు జననం తో అటు పరలోకం, ఇటు భూలోకం, సంతోష భరితం అయింది.

క్రిస్మస్ అంటే అత్యానంద భరితులు కావడం. క్రిస్మస్ అంటే ఆరాధించడం. క్రిస్మస్ అంటే అర్పించడం. చివరిగా క్రిస్మస్ అంటే వేరొక మార్గం గుండా పయనించడం. పాత మార్గాలు, పాత పాపాలు వదిలి, మరో నూతన మార్గం గుండా క్రీస్తు తో పయనించడం.


మీ అందరికి క్రిస్మస్ మరియు నూతన సంవత్సర శుభాకాంక్షలు.




❖❖❖❖❖





❖❖❖❖❖






# మంచి పుస్తకం

**-శ్రీమతి విజయ చావలి, సిడ్నీ**



ఒంటరై మనసు రోదిస్తే

జంటగా దేహ బాధ బాధిస్తే

తోడు కాదా పుస్తకం

జోడు కదా వో మంచి నేస్తం

తెలియని ప్రపంచాన్ని వూహాకందేలా

తెలుసుకోవాలని

మరువని మహానుభావుల మనోగతాల్ని

తలుచుకోవాలని

ఎదుగుతున్న విద్యార్థి కి

పెరుగుతున్న మనోవికాసానికి

పుస్తకం విజ్ఞానానికి కేతనం

పుస్తకం వినయానికి సంకేతం

అలుపెరుగని పయనంలో చేదు జిహ్వాకు

మలుపు తిప్పే కథలు రస గుళికలు.

అనువుగ అన్యుల బాధ సూచిస్తూ

సులువుగ అమిత బాధ తుంచేసే

పుస్తకాలు కాదా ఔషధాలు

చేదుకు తీపి పులిమి చేసే కషాయాలు.

హాస్యాన్ని జుర్రుకోవడానికి

లాస్యాన్ని పొదువుకోవడానికి

మోసాన్ని గ్రహించడానికి

జీవితాన్ని చదవాలన్నా

పరీక్షలలో గెలవాలన్నా

ప్రయాణంలో సేద తీరాలన్న

నేనున్నా ననేది పుస్తకం

మేను మరపించేది పుస్తకం

రచనలో చమక్కులు

వచనంలో చెళుకులు

వర్ణనలు, వచనాలు

కధనం, గమనం

పరిసరాలు పరిస్థితులు

మలుపులు గెలుపులు

ఆవేశాలు ఆలోచనలు

అభిమానాలు అనురాగాలు

ఆప్యాయతలు అనుబంధాలు

బాధలు బాధ్యతలు

కల్పితాలు కమతాలు

నిజాలు యిజాలు

విశ్లేషణలు విశేషాలు

స్ఫూర్తి ప్రదాత జీవిత చరిత

వల కాని వల నవల

పూనికతో ఆలోచింపచేసేది కథానిక

విషయగ్రహణకు విజ్ఞాన సర్వస్వం

విషమ సమస్యలు వివేక పరిష్కారం

నడవడిని తీర్చేది

వొరవడిని మార్చేది


తోడు కాదా పుస్తకం

జోడు కదా మంచి నేస్తం.

## తెలుగుబడి వేడుకలు







Wishing you a HAPPY DIWALI
SMG Stone
SMG Stone pty ltd.
Web: http://www.smgstone.com.au
Phone : +61 2 9708 5566
Mobile : +61 418 696 672
Email: info@smgstone.com.au
STONE WITH LIFE
FOR STYLE AND ELEGANCE
FOR INDOORS AND OUTDOORS
Welcome to SMG Stone Pty Ltd . SMG Stone, based in Sydney, is committed to bring the nature to your homes from around the world. Established in 1992, SMG gained expertise in selecting, procuring and supplying natural stone from around the world. SMG has a huge selection of surfacing options for paving, building facades, lobbies, vanities, staircases and landscaping features. We are direct importers and wholesale distributors of quality natural stones such as granite, marble, slate, sandstones, cobble and the engineered stones in slab form for use in the manufacture of kitchen and vanity bench tops as well as other building uses.
Based in Sydney Australia with warehouses in Sydney and Melbourne, we are one of the reputed suppliers of an exclusive range of world class marble stone, granite and other natural stones. We import natural stone from around the world.
At SMG Stone Pty Ltd (SMG) we have the finest and largest product range. Our Sydney warehouse contain over 50,000sqm of natural stone. We have streamlined the supply chain for your convenience. We aim to achieve 100% client satisfaction by delivering a beautiful product with the highest quality and most importantly, with the right price. As project suppliers, we are able to procure natural stone according to your own specifications.
Specialized in the supply of natural stone products for hospitality, multi-family residential dwellings and institutional projects.
BRING NATURE TO HOMES
Designed by DSLRCREW

# కళ్ళజోడు

-శ్రీమతి పెయ్యేటి శ్రీదేవి, హైద్రాబాద్

సులోచన అప్పుడే పేపరు కుర్రాడిచ్చిన వీక్లీ పుచ్చుకుని ఇల్లంతా వెతికేస్తోంది. ఎక్కడా కనిపించలేదు. కనిపించడానికి కళ్ళకి కళ్ళజోడుంటేగా? అసలు కళ్ళజోడే కనిపించక పోతే ఎలా?

'ఏమిటే సులోచనా, వెతుకుతున్నావు? బట్టలు, పేపర్లు, పుస్తకాలు అన్నీ కింద పడేసావు. ఏం కనబడలేదు?' అడిగింది అత్తగారు.

పదకొండేళ్ళ సుపుత్రుడు మధు, 'ఏం పోయింది మమ్మీ? నా టేబుల్ మీద బుక్సన్నీ పడేసావు?'

'ఏం కనబడలేదమ్మా? నా బుక్ షెల్ఫ్ లో పుస్తకాలన్నీ కూడా కింద పడేసావు? ఇప్పుడు స్కూల్ కి తీసికెళ్ళాల్సిన బుక్సు కూడా కనిపించటల్లేదు. ఏం పోయింది?' అడిగింది కూతురు సుధ.

'నా కళ్ళజోడే. కొంచెం వెతికిపెట్టండి. వెంటనే వెతికిచ్చిన వాళ్ళకి మంచి బహుమతిస్తా. అర్జంటుగా ఇవ్వాలి. ఉదయమే బ్రష్ చేసుకునొచ్చి కాఫీ కలపబోతుంటే జయలక్ష్మాంటీ ఫోన్ చేసి, 'సులోచనా! వీక్లీలో నీ కథ పడింది.' అంటూ కంగ్రాట్సు చెప్పింది.'

'నిన్న టి.వి. మీద చూసా మమ్మీ.' అంటూ టి.వి.మీదున్న కళ్ళజోడు ఇచ్చి, 'వెతికిచ్చాగా? ఏదీ నా బహుమతి?' అన్నాడు.

గమ్మున ఆ కళ్ళజోడు కళ్ళకి పెట్టుకుని తన కథ చదువుదామని వీక్లీ తిరగేస్తుంటే అక్షరాలు ఒక్కటీ కనిపించలేదు. 'ఒరేయ్! ఈ కళ్ళజోడు నాది కాదురా, నానమ్మది.'

'ఒరేయ్! నా కళ్ళజోడు తియ్యకురో. ఏదీ, ఇలాగియ్యి. దీనికోసమే ఎక్కడ పెట్టానో మర్చిపోయి వెతుక్కుంటున్నాను.'

'అయితే నానమ్మా! నీ కళ్ళజోడు వెతికిచ్చాగా? నాకు బహుమతియ్యి.'

'ఏడిసావులే వెర్రినాగన్నా! నిన్నేమన్నా కళ్ళజోడు వెతికిమ్మన్నానా? నేనక్కడ పెట్టుకున్న కళ్ళజోడు తీసి నాకిచ్చి బహుమతి అడుగుతావా?'

'ఏనా అమ్మా, నానమ్మా! మొహానికంత చారెడేసి కళ్ళేసుకుని కనబడక పోవడమేమిటి?'

'సరేలే. అమ్మమ్మవి అంటే, మా అమ్మవి మాకన్నాపెద్దకళ్ళు. మా మామయ్యలు దీనికి ఒళ్ళంతా కళ్ళే అనేవాళ్ళు. ఎప్పుడన్నా కళ్ళజోడు కనబడకపోతే అంత పెద్ద కళ్ళున్నా ఏమన్నా వుత్తరాలొస్తే కళ్ళు చికిలించుకు చదివేది. అప్పుడు నేనూ నీకులాగే అనుకునేదాన్ని, అంత పెద్ద కళ్ళుంటే కనబడక పోవడమేమిటని. ఇప్పుడా బాధేమిటో తెలిసింది. రేపు నీకూ పెద్దయ్యాక కళ్ళజోడొస్తే ఆ బాధేమిటో తెలుస్తుంది లేరా.'
అంది సులోచన కొడుకు మధుతో.

'అమ్మా! ఒకవేళ వాషింగ్ మెషీన్లో బట్టలతో పాటు వేసేసావేమో చూడు. ఆదివరకోసారి అలాగే జరిగిందిగా?' అంది కూతురు సుధ.

'నిన్న, ఇవాళా బట్టల మెషీన్లో వెయ్యలేదుగా, కనుక ఆ చాన్సే లేదు.'

'ఏనా అమ్మా! కళ్ళజోడు తీసి ఎక్కడన్నా పెట్టేటప్పుడు ఇక్కడ పెడుతున్నాను అని గుర్తు పెట్టుకోవాలి. అలా అయితే ఎప్పటికీ మర్చిపోరు.'

'సరేలే, వెతికిచ్చేదట్టే పోయి నాకు నీతులు చెప్పమనా? నువు ఏమన్నా పెన్ను కనబడకపోతే ఎంత హడావిడి చేస్తావు?'

'నా పెన్ను ఎవరో తీసి వాడతారు కాబట్టి వెతుక్కోవాల్సి వస్తుంది. అయినా ఎక్కడ పెట్టిన వస్తువు అక్కడ పెడితే అది మనిల్లెందుకవుతుందీ? పక్కవాళ్ళిల్లవుతుంది. పక్క వాళ్ళిల్లు ఇంతకన్నా ఘోరంగా వుంటుంది. అయినా నేనో పక్క కళ్ళజోడు కనబడక బాధ పడుతుంటే నీ జోకులేమిటే?'

'సరేలే, ఎక్కడ పెట్టి మర్చిపోయావో ఒకసారి బాగా గుర్తు చేసుకో అమ్మా.'

కూతురు చెప్పినట్టు ఎక్కడ పెట్టిందో గుర్తు చేసుకుంటూ అలా చాలా దూరం వెనక్కి ఎటో వెళ్ళిపోయింది మనసు.

***************************

సులోచనకి అమ్మ గుర్తుకు వచ్చింది. అప్పుడు ఆ వీధి మొత్తానికి టి.వి. వీళ్ళకొక్కళ్ళకే వుండేది. అప్పటిరోజుల్లో ఇంకా సి.డి.లు, పెన్ డ్రైవ్ లు లేవు. టి.వి.లో ఇప్పుడున్నన్ని ఛానెళ్ళూ లేవు. ఒక్క దూరదర్శన్ హిందీ ఛానెల్ మాత్రమే వుండేది. ఎప్పుడో ఆరునెలలకోసారి హిందీ దూరదర్శన్ లో ఓ తెలుగు సినిమా వస్తే, టి.వి. ఇంకా కొనని వాళ్ళు, ఇరుగు పొరుగు, అందరూ కలిసి ఎగబడి చూసేవారు ఆ తెలుగు సినిమాని. అప్పుడు వాళ్ళ హాలంతా నిండిపోయి, వాళ్ళు కూచోడానికి జాగా లేక, బైటివాళ్ళు కుర్చీలన్నీ ఆక్రమించి హాయిగా తమ ఇంట్లో చూస్తుంటే, వాళ్ళు మాత్రం బైటివాళ్ళలా బైట నుంచుని చూడాల్సొచ్చేది. అలా నుంచున్నప్పుడు ఒకమ్మాయి తనెవరో తెలియక, టి.వి. వాళ్ళదే అనే ఇంగిత జ్ఞానం లేకుండా తనని తోసేసి లోపలికెళ్ళి హాయిగా తను చదువుకునే కుర్చీలో కూచుని టి.వి. చూడసాగింది. అమ్మకి, నాన్నకి మొహమాటం వెళిపోమని చెప్పటానికి. ఇరుగు పొరుగుతో గొడవ పెట్టుకుంటే అవసరానికి ఎవరూ రాకపోగా, ఊరూ వాడా చెడ్డ ప్రచారం చేస్తారు.

శని, ఆదివారాలు అమ్మ సుందరం కిళ్ళీషాపులో సావిత్రి, జమున సినిమాలు, లవకుశ, సీతారామకళ్యాణం సినిమా కేసెట్లు రెంటుకి తెచ్చేది. అమ్మతో ఎప్పుడన్నా తనూ వెళ్ళేది. అప్పటికి అమ్మకి రోజు తలనెప్పి అని బాధపడేది. పుస్తకం చదవలేకపోయేది. అప్పుడు కళ్ళు పరీక్ష చేసి సైటు వచ్చిందంటూ అమ్మకి కళ్ళజోడు వాడుతున్నారు.

అమ్మ కళ్ళజోడు పెట్టుకుంటే 'డాక్టరమ్మలా వున్నావే.' అనేవారు నాన్నగారు. అమ్మ పేపరు చదువుకునేటప్పుడు మాత్రమే కళ్ళజోడు పెట్టుకునేది. ఒకసారి అమ్మతో షాపింగ్ కెడుతూ దారిలో శంకరం షాపులో కేసెట్ తీసుకుందామని వెళ్ళింది. శంకరం ఏం సినిమాలున్నాయో లిస్టు చూపించాడు. అమ్మ చదువు రానిదానిలా దీని పేరేమిటి, దీని పేరేమిటి అని

అడిగింది షాపతన్ని.  సినిమా పేర్లన్నీ చెప్పాడు.  అప్పుడు వాడు చెప్పిన వాటిలో వెలుగునీడలు, సిరిసంపదలు, లవకుశ కేసెట్లు తీసుకుంది.

'ఏమిటమ్మా?  అందులో సినిమా పేర్లు ప్రింటు సరిగా లేదా?  అన్నీ ఏమేమిటని చదువు రానిదానిలా ఆ కొట్టబ్బాయిని అడుగుతావేమిటి?' అంది సులోచన తల్లితో.

'అదేమిటోనే, అక్షరాలన్నీ అలుక్కు పోయినట్లుగా వుండి ఏమీ కనిపించలేదు.'

'చెంపకి చేరేడేసి కళ్ళేసుకుని కనబడక పోవడమేమిటి?' అనుకుంది.

ఒకసారి అమ్మ తమ్ముడి పుట్టినరోజుకి వాడికిష్టమని చింతపండు పులిహోర చేసింది.  అమ్మ పులిహోర చాలా బాగా చేసేది.  అలాంటిది నన్ను కెవ్వున కేక పెట్టి, 'ఏమే, పులిహోర ఇల్లా వుందేమిటే, ఉత్తి పసుపన్నం లాగ?  నీకూ అలాగే కనిపిస్తోందా?  అప్పటికీ శనగపప్పు, ఆవాలు, ఎండుమిరపకాయలు, కరివేపాకు, జీడిపప్పు, ఇలా పోపు చాలా ఎక్కువే వేసి చేసాను.  పోపుగింజలేం కనిపించటల్లేదేమిటీ?' అంది.

అప్పుడు గమ్మున లోపలికి పరిగెత్తి, కళ్ళజోడు తెచ్చి, అమ్మ కళ్ళకి తగిలించి, 'ఇప్పుడు చూడు.' అన్నాను.

'ఔనేవ్!  కళ్ళజోడు పెట్టుకుంటే పోపుగింజలన్నీ బాగా కనిపిస్తున్నాయి.' అంది అమ్మ.

ఇంక ఆరోజు నించి రోజంతా ఉదయం లేచిందగ్గర్నించి పడుకునే వరకు అమ్మ కళ్ళజోడు కళ్ళనే వుండేది.  ఎప్పుడన్నా కళ్ళజోడు కనబడక పోతే 'ఎవరన్నా నా కళ్ళజోడు వెతికి పెట్టండర్రా.' అని ప్రాధేయపడేది.  అప్పుడు తను, అన్నయ్య, చిట్టిచెల్లి అందరూ యుద్ధప్రాతిపదికను ఇల్లంతా చిందర వందర చేసి వెతికిచ్చేవాళ్ళం.  ఒకసారి కళ్ళజోడు కొంచెం పగిలింది.  కొత్త కళ్ళజోడు కొనుక్కోకుండా పోయేదాకా పాపం ఆ కళ్ళజోడు తోనే కాలక్షేపం చేసింది.

ఒకసారి అమ్మ ఉల్లిపాయలు తరుగుతూంటే, అమ్మ కళ్ళు మండి కన్నీళ్ళు కారుస్తుంటే అప్పుడే వచ్చిన అన్నయ్య, అప్పుడు పదేళ్ళు వాడికి, 'అమ్మ ఎందుకేడుస్తోందే?  నాన్నేమన్నా అన్నారా?' అని అడిగాడు తనని.  'ఏమోరా, నాకేం తెలియదు.' అంది.  వాడికి అమ్మంటే ప్రాణం.

అయిదేళ్ళ తన చిట్టిచెల్లి రమ, 'అయినా అమ్మ కళ్ళజోడు పెట్టుకుందిగా?  ఎందుకు కన్నీళ్ళొస్తున్నాయి?' అంది తెలీక.

అప్పుడు దాని మాటలకి అమ్మ, అంత ఉల్లిపాయ పెట్టిన ఉల్లిబాధలోను, 'ఓసి పిచ్చిమొహమా!  చత్వారం వచ్చి కళ్ళకి కళ్ళజోడు పెట్టుకున్నంత మాత్రాన కన్నీళ్ళు కళ్ళకే వస్తాయి గాని కళ్ళజోడుకి రావు కదే?' అంది.

అమ్మ అన్న ఆ మాట విని కళ్ళజోడుకి సంబంధించిన జీవిత సత్యమేదో చెప్పినట్టనిపించి, అది గుర్తొచ్చి నవ్వుకుంటోంది.  'గారడి చేసే నీ కనులు, ఆరడి చేయును నా మనసు, తీయని ఆశల అలజడిలో ఊగే ఆగని లేవయసు ....' అంటూ పాట మొదలెట్టింది.

అమ్మ నవ్వుకుంటూ తనకిష్టమైన పాట పాడుకుంటూంటే, సుధ ఎక్కడ పెట్టిందో గుర్తొచ్చి నవ్వుతోందేమో అనుకుని, 'అమ్మయ్య, అమ్మా!  గుర్తొచ్చిందే ఎక్కడ పెట్టావో?' అని అడిగింది కూతురు సుధ.

'నీ మొహం!  కళ్ళజోడు కనబడలా, ఏదీ కనబడలా.  మా అమ్మ కళ్ళజోడు బాధ గుర్తొచ్చి, నవ్వొచ్చి, ఎందుకో ఆ పాట పాడాను.'

ఓ పక్క చేతిలో స్వాతి వీక్లీలో పడిన తన కథ చదువుకోలేక పోతున్నానే అన్న బాధ! స్వాతి వీక్లీలో తన కథ ఏ పేజీలో వుందో తిరగేసింది.  చదువుదామని ఎంత ప్రయత్నించినా అక్షరాలు అలుక్కుపోయినట్లు కనిపిస్తున్నాయి గాని, ఒక్కక్షరం కనబడితే ఒట్టు.  ఎమ్.ఏ. చదివి, గోల్డ్ మెడల్ సంపాదించి, అక్షరం ముక్క రానిదానిలా, ఆఖరికి చదువు రాని దానిలా అయింది తన బతుకు.  కళ్ళ వెంబడి నీళ్ళు వచ్చాయి తన దీన దుస్థితికి.

ఈలోగా పదిహేను రోజులు కేంపు అంటూ ఆఫీసు పని మీద ఢిల్లీ వెళ్ళిన భర్త రాజశేఖరం ఫోన్ చేసాడు.

'సులో!  నీ కథ పడిందని ఆఫీసులో మా ఫ్రెండు ఫోన్ చేసి చెప్పాడు.  కంగ్రాట్సు.  ఎన్నిసార్లు చదువుకున్నావు కథ?'

కళ్ళజోడు కనబడక చదవలేదంటే చిన్నతనంగా వుండి ఏం చెప్పలేక పొడిపొడిగా 'ఆ, చదివాను.' అంది.

'ఏమిటో అంత ముభావంగా వున్నావు?  ఒంట్లో బాగాలేదా?  మనసు బాగాలేదా?  నా కోసం బెంగ పెట్టుకున్నావా?  ఒక వారం విరహం తప్పదు.  సరే, వుంటా.  సాయంత్రం మాట్లాడతా.  అర్జంటు మీటింగుంది, వెడుతున్నా.  బై.' అంటూ ఫోను పెట్టేసాడు.

'అమ్మా!  నే కాలేజికి వెడుతున్నా.'  'అమ్మా!  స్కూల్ కి వెడుతున్నా.' అంటూ పిల్లలు వెళ్ళబోతుంటే, 'ఆగండి, రెండు నిముషాల్లో టిఫిన్ చేసిస్తా.'

'ఇప్పుడు టైమెంతైందనుకున్నావు?  9 గంటలు దాటింది.  నానమ్మ టిఫిన్ పెట్టి లంచ్ బాక్సు ఇచ్చిందిలే.  ఈలోగా కళ్ళజోడు వెతుక్కో.  దొరక్కపోతే సాయంత్రం మేం వచ్చి వెతుకుతాంలే.' అంటూ వెళిపోయారు.

'రావే, కళ్ళజోడు నెమ్మళంగా వెతకచ్చులే.  వున్నచోట వెతకాలి గాని, లేనిచోట వెతికితే ఏం కనపడుతుంది?  ఏమూల పడిందో!  స్నానం చేసిరా.  టిఫిన్ తిందూగాని.  ఇడ్లీ చేసాను.  వంట కూడా వండేసాను.  పోనీ ఎలాగూ పొద్దుపోయింది.  భోజనం చేద్దూగాని రా.' అంది అత్తగారు.

ఉదయం బ్రష్ చేసుకోగానే తన ఫ్రెండు జయలక్ష్మి ఫోను చేసి చెప్పగానే, పేపరు వాడిచ్చిన స్వాతి వీక్లీలో తన కథ ఎంతో ఆత్రంగా చదువుదామంటే, కళ్ళజోడు కనబడక, కాఫీ కూడా తాగకుండా, ఇల్లంతా వెతికింది.  కడుపులో ఆకలి, ఎలకలు పరిగెడుతున్నాయి.

అత్తగారు అది గ్రహించి వేడిగా కాఫీ అందించింది కోడలికి.  తన అత్తగారు దేవత.  అలాంటి అత్తగారు దొరకడం తన అదృష్టం. అనుకుంటూ కాఫీ తాగి, కాస్త శక్తి వచ్చినట్లనిపించినా, ఇంక కళ్ళజోడు వెతుకులాట, స్నానం వాయిదా వేసుకుని అలసటగా పడుకుంది.

ఈలోగా కాలింగ్ బెల్ మోగింది.  తలుపు తీసింది.  కొరియర్ బాయ్.  తన కథ పడినందుకు స్వాతి వీక్లీ కాంప్లిమెంటరీ కాపీ, కథకి పారితోషికం చెక్కు సంతకం పెట్టి తీసుకుంది.

'రా.  భోంచేద్దాం.' అంది అత్తగారు.

'అయ్యో, మీరు తినలేక పోయారా?  ఎప్పుడూ నాతోనే కలిసి భోంచేయాలంటారు.  మీరు ముందర తినేయచ్చుగా?  ఉండండి.  స్నానం చేసొస్తా.' అంటూ స్నానం చేసి వచ్చాక ఇద్దరూ భోంచేసారు.

మళ్ళీ కళ్ళజోడు కోసం వెతుకుతూంటే అత్తగారు అడిగింది, 'మర్చేపోయాను.  రెండు రోజుల క్రితం ఈ కళ్ళజోడు సరిగా కనిపించటల్లేదని, అమ్మాయీ, నువ్వూ కళ్ళజోడు డాక్టరు దగ్గరకెళ్ళి పరీక్ష చేయించుకున్నారుగా?  సైటు పెరిగిందని, కళ్ళద్దాలు పవరు పెరిగిందని ఇంకో కళ్ళద్దాలు రాసారన్నావు.  ఆర్డరిచ్చారుగా?  ఏమైంది?  ఆ కొత్త కళ్ళజోడు అయిందేమో, వెళ్ళి తెచ్చుకోలేక పోయావా?'

అప్పుడు గుర్తొచ్చింది.  తను వాడే కళ్ళజోడు సడన్ గా చదువుతుంటే కనబడ్డం మానేసింది.  తలనెప్పి వచ్చి కళ్ళు లాగడం మొదలైంది.

'ఒరే మధూ!  నా కళ్ళజోడుకి కూడా చత్వారం వచ్చినట్టుందిరా.  అక్షరాలు కనిపించటల్లేదు.  భూతద్దం వుంటే తీసుకురా.' పుస్తకం చదువుతూ అంది.

'ఎందుకూ?  భూతద్దాలే కళ్ళజోడుకి పెట్టవే మమ్మీ.'

అప్పుడు కొడుకు మధు ఫ్రెండు రవి తండ్రి కళ్ళడాక్టరు, మధుని తీసుకుని రవి తండ్రి దగ్గర చూపించుకుంది.  ఇంట్లోనే వుండి చూస్తాడు.  కళ్ళజోళ్ళ షాపూ అక్కడే వుంది.  రవి వాళ్ళమ్మగారు ఇంట్లోకి రమ్మని ఎంతో మర్యాద చేసారు.  రవి తండ్రి కళ్ళు టెస్ట్ చేసి, 'ఈ కళ్ళజోడు మీకు పనికిరాదు.  సైటు పెరిగింది.  బాగా దూరదృష్టి పెరిగింది.  కళ్ళద్దాలు మార్చాలి.' అంటూ పవర్ ఎక్కువ వున్నది రాసిచ్చాడు.

'మా మమ్మీకి ఐ.క్యూ. ఎక్కువైపోయి, అన్నీ దూరదృష్టితో ఆలోచిస్తుంది.  అందుకే సైటు పెరిగి భూతద్దాలు వెయ్యాల్సొస్తోంది.' అన్నాడు రవి.  వాడి మాటలకి అందరూ నవ్వారు.

కొత్త కళ్ళజోడు అర్జంటుగా ఇమ్మని చెబుతే, మర్నాడే ఇచ్చేస్తానన్నాడు.

అది గుర్తొచ్చి ఫోన్ చేసింది కళ్ళజోడు షాపుకి, కళ్ళద్దాలు ఆయాయేమోనని.  ఇంకో వారం రోజులు పడుతుందిట.  చేసే అతను ఊరెళ్ళాడుట.  అత్తగారితో చెప్పింది.

ఆరాత్రి భర్త ఫోన్ చేసాడు. 'సులో!  అనుకోకుండా మీటింగ్ కాన్సిల్ అయింది.  అందుకని నేను ఈరోజు రాత్రి 11 గంటల ఫ్లైట్ లో బయలుదేరి వస్తున్నాను.  ఇక్కడ స్వాతి వీక్లీ దొరికింది.  నీ కథ చదివాను.  చాలా బాగుంది.  ఎలా అయినా నువు చేయి తిరిగిన రచయిత్రివోయ్.  కథకి బొమ్మ చాలా బాగా వేసాడు కదూ.  ఏమిటీ, ఇంకా డల్ గా వున్నావు?  అమ్మ, పిల్లలు బాగున్నారు కదా?'

'ఆ.  అంతా బాగున్నాం.' అంది.

ఆరాత్రి ప్రత్యేకంగా వంట చేసింది.  కూతుర్ని పిలిచి, 'సుధా!  నాన్నగారు ఈరోజు వస్తున్నారు.  త్వరగా దుప్పటి తీసి

కొత్త దుప్పటి వెయ్యాలమ్మా.' అని పురమాయించింది.

'ఆ. నేను హోమ్ వర్క్ చేసి మారుస్తాను మమ్మీ.'

'అప్పటిదాకా కుదరదు. నాన్న వచ్చేది రైల్లో కాదు. ఫ్లైట్ లో. త్వరగా మార్చు.'

'అలాగే.' అంటూ పాత దుప్పటి తీస్తుంటే కిందపడిన చప్పుడై ఏమిటా అని చూసి, 'అమ్మా!' అని ఒక్కసారిగా ఇల్లు అదిరిపోయేలా గావుకేక పెట్టింది.

'ఏమిటే, ఏమైంది?' అంటూ కంగారుగా పరిగెట్టుకొచ్చింది. ఇదిగో నీ కళ్ళజోడు. దుప్పటి తీస్తుంటే పడింది. నీ కళ్ళజోడు వెతికిచ్చినందుకు నాకేం గిఫ్టిస్తావు?' అడిగింది.

'నీ మొహంలే. నువ్వేం వెతకలేదు. ఇలాగియ్యి. ముందర కథ చదవాలి.' అంటూ లాక్కుంది.

అది మెరూన్ కలర్ కలంకారీ డిజైన్ దుప్పటి. ఆ డిజైన్ లో కళ్ళజోడు ఎదురుగుండానే వున్నా కనిపించలేదు. కథ చదువుదామన్నా ఆ కళ్ళజోడు సరిగా ఆనలేదు.

ఈలోగా టాక్సీలోంచి సూట్ కేస్ తో రాజశేఖరం లోపలికొచ్చాడు. ఆ రోజు ఉదయం నించి రాత్రి దాకా కళ్ళజోడు గురించి పడ్డ కష్టాలు చెప్పలేదు. మధు పడుకుని నిద్ర పోయాడు. లేకపోతే చెప్పేసే వాడే.

మర్నాడు పొద్దున్నే తన స్నేహితురాలు జయలక్ష్మి వచ్చి కళ్ళజోడు తెచ్చి, 'తల్లీ! నువు రెండు రోజుల క్రితం మా ఇంటికి వచ్చినప్పుడు నీ కళ్ళజోడు తీసి టేబులు మీద పెట్టి మొహం కడుక్కున్నావు, ఏదో అంటుకుందని. గుర్తుందా? అక్కడే పక్కన మా ఆడబడుచు కళ్ళజోడుంటే పెట్టుకుని వెళిపోయావు. మా ఆడబడుచు 'బాబో! నాకేదో అయిపోయింది కళ్ళకంటూ కళ్ళ డాక్టరు దగ్గరకి వెడితే, 'ఈ కళ్ళజోడు మీది కాదు. ఇది బాగా హైపవరు.' అన్నాడు. ఈ పొరపాటు ఎలా జరిగిందా అని బుర్ర బద్దలు కొట్టుకుంటూంటే నువు షాపింగ్ కెడుతూ మా యింటికి రావడం, మొహం రుద్దుకోవడం గుర్తొచ్చింది. ఇదిగో తల్లీ, నీ కళ్ళజోడు. ఏదీ, మా ఆడబడుచు కళ్ళజోడు? ఆవిడ నామీద కారాలు మిరియాలు నూరుతోంది. ఈ రోజు రాత్రి ఊరెళిపోతుంది.' అంటూ కాఫీ తాగమన్నా కూడా తాగకుండా హడావిడిగా వెళిపోయింది జయలక్ష్మి.

'హమ్మయ్య!' అనుకుంటూ ఆ కళ్ళజోడు శుబ్భరంగా తుడిచి కళ్ళకి పెట్టుకుంది. అర్జంటుగా గదిలోకెళ్ళి వీక్లీలో తన కథ చదువుకుంది ఆనందంగా.

జరిగిన రాద్ధాంతమంతా కూతురు తండ్రికి చెప్పింది.

'నీకోసం మరో రెండు కళ్ళజోళ్ళు కొని బీరువాలో పెట్టానని చెప్పాగా? తీసుకోలేదా?' అడిగాడు భర్త.

'నాకు తెలీదే, మీరు కొన్నట్టు? నాకెక్కడ చెప్పారు? చెప్పలేదు.'

'చెప్పాను.'

'చెప్పలేదు.'

'చెప్పాను, చెప్పాను, చెప్పాను.'

'చెప్పలేదు, చెప్పలేదు, చెప్పలేదు. '

'అబ్బబ్బ, వాదులాడుకోకండి. ఎలాగో కళ్ళజోడు కనిపించిందిగా? ఈ సారెప్పుడన్నా కళ్ళజోడు కనిపించకపోతే, ఇంకో కళ్ళజోడు పెట్టుకుని వెతుక్కోవే సులోచనా!' అత్తగారి ఉచిత సలహా.

ఆరోజు మధ్యాహ్నం సైటు పవరు పెరిగిందంటూ డాక్టర్ రాసిచ్చిన కళ్ళజోడు ఆర్డర్ కేన్సిల్ చెయ్యమంది ఫోను చేసి.

*************************

కొన్నేళ్ళు పోయాక కూతురు సుధకి పెళ్ళయి అమెరికా వెళిపోయింది.

కొడుకు పెళ్ళి చూపులకి వెళ్ళి, అమ్మాయిని ఏమన్నా అడుగు అని తన అన్న, చెల్లి అంటుంటే, మొహమాట పడుతూనే, 'నాకేం పనక్కర్లేదమ్మా. నా కళ్ళజోడు ఎక్కడో పెట్టి మర్చిపోతుంటా. అది వెతికిస్తే చాలు.' అంది.

'అందులో మా అమ్మాయి ఎక్స్ పర్ట్ అక్కయ్య గారూ! ఎక్కడే వస్తువున్నా, గుండుసూది దగ్గర్నుంచి చిటికెన వేలి వుంగరం దాకా ఎక్కడున్నా చిటికెలో వెతికిస్తుంది.' అన్నాడు అమ్మాయి శోభన తండ్రి.

'అయితే సులోచనా! నీ సులోచనాలకి మంచి బాడీగార్డు దొరికింది.' అన్నాడు రాజశేఖరం హాస్యంగా.

అందరూ హాయిగా నవ్వుకున్నారు.

❖❖❖❖❖






❖❖❖❖❖

# భాగవతం లో పరమాత్మ

-శ్రీ పెయ్యేటి రంగారావు, హైద్రాబాద్



ఆయన పరమాత్మ. ప్రపంచానికి గీతను బోధించిన భగవానుడు. ఏమి చెయ్యాలి, ఏమి చేయకూడదు, ఎలా వుండాలి, ఎలా వుండకూడదు, ఇలా అన్నీ చక్కగా తెలియజేసినాడు. మరి ఆ శ్రీకృష్ణపరమాత్మ భాగవతంలోకి ఒక్కసారి తొంగి చూద్దామా?

నాది భారతదేశం, నాది అమెరికా, నాది ఆస్ట్రేలియా అని మానవులు చెప్పుకునేలాగ ఆయనకు ఇది నా జన్మస్థలం అని చెప్పుకోవడానికి ఏమీ లేదు. చెరసాలలో జన్మించాడు. పుట్టడమే మృత్యువును తలపై మోసుకుంటూ పుట్టాడు. క్రూరుడైన కంసుడు ఏ క్షణాన ఖడ్గం ధరించి వస్తాడో, ఈ నోరులేని పసికూనను వధిస్తాడో అని వసుదేవుడు విలవిలలాడిపోతుండగా మార్గాంతరాన్ని సూచించాడు. బాగానే వుంది. కానీ పుట్టి ఘడియలైనా కాకుండానే తలిదండ్రులకు దూరమైపోయాడు. తల్లి ప్రేమకు, తల్లి పాలకు నోచుకోలేదు. ఎక్కడో ఆమడలు, ఆమడలు దూరాన ఒక పల్లెలో, వ్రేపల్లెలో యశోద సంరక్షణలోకి చేరాడు. క్షత్రియుడిగా పుట్టాడు. యాదవుడిగా బ్రతికాడు. అక్కడికి హమ్మయ్య, బిడ్డకు బాలారిష్టం గడిచింది కదా అని అనుకొనే వీలు లేకుండా పోయింది కదా? నెలల కూనగా వుండగానే మరొక గండం! కంసుడి పంపున వచ్చిన పూతన నిర్దయగా పసికూనకు స్తన్యానికి బదులు విషం త్రాపించబోయింది. 'భగవంతుడి' దయ వలన ఆ గండం గడిచి బిడ్డ బ్రతికాడు. మళ్ళీ అంతలోనే మరొక బాలారిష్టం! శకటాసురుడు వచ్చి ఆ బిడ్డను అంతమొందించ బోయాడు. మళ్ళీ

'భగవంతుడి' దయ వలన ఆ పసిబాలుడు గండం గడిచి గట్టెక్కాడు.  ఒక గురుకులం లేదు, ఒక చదువు లేదు, ఒక సంధ్య లేదు.  చదువుకోవలసిన వయసులో గోవులను కాచుకుంటూ వనాలలో తిరిగాడు.  అలాగైనా సరే, బిడ్డ బ్రతికి బట్ట కడితే చాలు అనుకుంటూంటే, కాళీయుడనే విషసర్పం అతడిని అంతమొందించడానికి ప్రయత్నించింది.  అయినా మళ్ళీ 'భగవంతుడి' దయ వలన ఆ పాము భంగపడి, ఆ బాలుడు బ్రతికాడు.

శ్రీకృష్ణుడిని ఒక సామాన్య బాలుడిగా అనుకుంటూ భాగవతం చదువుతే నాకు కలిగిన భావం ఇది.  ఐతే ఇందులో పరమార్థం ఏమిటి అని ఆలోచిస్తే....

లీలా మానుష విగ్రహ ధారి తన లీలలను చూపడానికి ఈ కష్టాలన్నీ అనుభవించినట్లుగా చూపాడు.  ఆయనది పాంచభౌతిక శరీరం కాదు.  కానీ మానవులకు కష్టాలు రావడం పూర్వజన్మ సంచితమని, వాటిని ధైర్యంగా ఎదుర్కోవడమే కర్తవ్యమని బోధించడానికే ఆయన ఆ లీలలు చూపాడు.  అంతేకాదు, కులాలు, మతాలు అంటూ మీ చుట్టూ అడ్డుగోడలు నిర్మించుకుని, బావిలో కప్పల లాగ సంకుచితంగా బ్రతక వద్దని సూచించాడు.  మానవులందరూ ఒకటే అని చూపాడు.  మీరు చేసే కర్మల ద్వారానే మీరు ఉత్తములుగా గాని, అధములుగా గాని పరిగణింప బడతారు సుమా అని సూచించాడు.  చివరగా మానవులకు దశానిర్దేశ్యం చేసే గీతను ఉపదేశించి, కర్మలనాచరించాలి, విధులనుంచి పైదొలగకూడదు సుమా అని చెబుతూనే, మోక్షం పొందడానికి మార్గాన్ని చూపించాడు.

❖❖❖❖❖




❖❖❖❖❖



# తెలుగు బడి

# Telugu Badi

## తెలుగు బడికి ఆహ్వానం

## Welcome to Telugu Language School.

| **We provide:** | |
|---|---|
| ➢ Caring teachers<br>➢ Personal attention | ➢ Attractive learning activities<br>➢ Outcomes based teaching |

**A great opportunity for your child to learn Telugu.**

**Enrol in your nearest school today for 2019 starting on Sun, 3-Feb-2019.**

| | | |
|---|---|---|
| **Our Schools:** | Strathfield South PS | Eastwood PS |
| | Hambledon PS (Quakers Hill) | Hornsby South PS |
| | Darcy Rd PS (Wentworthville) | Holsworthy PS |

**When:** Every Sunday from 10 am to 12 noon (during school terms)

For details,
Visit: www.sydneytelugu.org
Call: 0402 169 963
Email: school@sydneytelugu.org

# భయం వద్దు! జయమే నీ హద్దు!

- శ్రీ అమరనాథ్ జగర్లపూడి- కౌన్సిలింగ్ సైకాలజిస్ట్, హైద్రాబాద్ -9849545257




**దుక్కి దున్నందే మొక్క మొలవదు! ప్రయత్నం చేయకుండా ఫలితం రాదు! జయానికి, అపజయానికి మూలాలివే. ప్రతి విజయం వెనక నిరంతర సాధన, ప్రతి అపజయంలో జయం సాధించటం వెనుక పట్టు వదలని దృఢ నిశ్చయం అనేది మరవద్దు! అపజయం అనేది ప్రతికూలం (నెగటివ్) కాదు తిరిగి ప్రయత్నం చేయకపోవటమే నిజమైన అపజయం. ఇది ప్రతి విద్యార్థి , ప్రతి యువకుడు ఖచ్చితం గా మనస్సులో బలంగా ముద్ర వేసుకొని ప్రయత్నాలు ప్రారంభించాలి.**

నేటి విద్యార్థి, యువత చదువుల్లో మరియు ఉద్యోగాల్లో ఉద్వేగాలకు ముగింపు చెప్పే సమయం ఆసన్నమైంది. దానికి తగ్గట్టుగా ధీటుగా చదువుల్లో నైనా, ఉద్యోగ ప్రయత్నాలలోనైనా పట్టువదలని కృషి పెరగవలసిన ఆవశ్యకం ఎంతైనా వుంది. ముఖ్యంగా విద్యార్థులైనా, యువకులైనా అవసరమైనప్పుడే అవగాహన పెంచుకుంటే చాలానే అభిప్రాయాలకు అడ్డుకట్ట వేసి నిత్య సాధన ద్వారా అనుకున్న ఫలితాలను అవలీలగా సాధించ వచ్చు .ఉదాహరణకు" ఈ రోజు పని రేపటికి వాయిదా వేస్తే రేపు రెండురోజుల పని చేయవలసి వస్తుందనేది చైనా సామెత" అవసరమైన విషయాలలో అవగాహన అలవరచుకోవాలంటే విద్యార్థి దశ నుండే చేసే సాధనే సంపూర్ణమైన విజయాన్ని అందచేస్తుందనేది తిరుగులేని సత్యం!

పరీక్షలలో కానీ ఉద్యోగ ఇంటర్వ్యూస్ లో కానీ ఒత్తిడికి గురికావటానికి ప్రధాన కారణం వాయిదా పద్ధతులలో చేసే సాధనే ప్రధాన కారణం.నేటి ఈ పోటీతత్వ ప్రపంచంలో ఏదో సాధించాలనే తపన ఒక్కటే సరిపోదు. కార్యాచరణంలో ప్రణాళికా బద్ధమైన సాధన లేకపోతె చేతికి అందాల్సిన అవకాశాలు పోతాయి. "కోరికనేది అమూల్యమైనది కానీ దానికి ఆలశ్యం  అనేది తగిలితే జీవితంలో చెల్లించాలిసిన మూల్య భారీగా ఉంటుంది.

ముఖ్యంగా విజయం అందుకోవడంలో వెనకపడటానికి  ఇంకొక ముఖ్య కారణం మనల్ని ఇతరులతో పోల్చుకుంటూ మనకంటే ఎదుటివారిలోనే నిపుణతల స్థాయి ఎక్కువగా ఉంటాయనే భ్రమల మధ్య నలగటం. వాస్తవంలో ఇది నిజంగా  మన ఎదుగుదలకు గొడ్డలిపెట్టే . ఎందుకంటె ప్రపంచంలో ఎవరు ఏ విషయంలోనైనా  విజయం సాధించిన దాని వెనుక వున్నా ఒకే ఒక మహత్తర శక్తి క్రమశిక్షణ తో పట్టువదలని నిత్య సాధనే అనేది తిరుగులేని వాస్తవం. అందుకే జీవితంలో మొదట మన మీద మనం నమ్మకం పెంచుకోవాలి అందుకే మనం ఏ పనిని ప్రారంభించినా అది ఆరంభ శూరత్వంగా కాకుండా నిరంతంర సాధన వలన మనలో ఆత్మస్తైర్యం పెరగటమే కాకుండా మనలో ఉన్న భయం స్థానంలో జయం వచ్చి కూర్చుంటుంది.

అసలు భయం తాలూకా మూలలను కూడా ఒక్కసారి తెలుసుకుంటే మనలో ఉన్న అనేకానేక అనుమానాలను కూడా పటాపంచలు చేసినట్లుంటుంది. ఏ విధంగా వీటిపట్ల మన అవగాహన పెరగాలి ? ఏ విధంగా వీటిని అధిగమించాలి ?ఈ ప్రశ్నలన్నింటికీ ఒకటే సమాధానం మనలోని మన మనసే దాని పైనే ఈ భయం తాలూకా ముద్రలు. (మన మెదడులో నిక్షిప్తమైన భయం తాలూకా ఆలోచనలు) అందుకే అభివృద్ధి వైపు అడుగు వేసే ప్రయత్నంలో భాగంగా మన పట్ల, మనం చేసే పని పట్ల స్పష్టమైన అవగాహన పెంచుకోవటం. మన పైన మనకు పెరిగే ఈ నమ్మకమే అపజయాల్ని ఆమడ దూరం లోకి విసిరేస్తుంది. వాస్తవంగా గమనిస్తే తమ పట్ల తమకు నమ్మకం లేనివారే ఎక్కువగా ఈ భయాలకు లోనౌతూ అందాల్సిన విజయాలను దూరం చేసుకుంటుంటారు. దీని వలన మానసిక సున్నితత్వం పెరిగి చిన్న చిన్న అపజయాలను తట్టుకోలేని స్థితికి మనిషి మానసిక స్థితి తయారౌతుంది.

దీనికి మనకు మనంగా నిజాయితీగా వేసుకోవాల్సిన కొన్ని ప్రశ్నలు మన జీవన చిత్రాన్ని సమూలంగా మార్చటమే కాదు మనల్ని అనుకూల దృక్పధం వైపు నడిపించి జీవితాన్ని జయంతో జత పరుస్తుంది ఇవి ఒక్కసారి చూడండి.

- మనం చేసే ఏ పని పైనైనా మన అవగాహన ఏమిటి?
- చేయ బోయే పని పట్ల మన ఇష్టత యెంత శాతం వుంది?
- అనుకున్న పనిని సాధించటానికి మన ప్రాధాన్యతలు ఏమిటి? ( టైం టేబుల్ )
- అనుకున్న పనిని సాధించటానికి మన సాధన ఏ రీతిలో జరుగుతోంది?
- రోజు మొత్తంలోని సమయంలో యెంత సమయం మనం మన పని పట్ల నిమగ్నమై వున్నాం?
- మనలో పెరిగే అవగాహనను ఎప్పటికప్పుడు మనకు మనం పరిశీలించుకుంటున్నామా?
- సామాజికంగా, సాంఘిక అంశాలపై మనకున్న పట్టు ఏమిటి?
- మన ప్రయత్నంలో మన కొచ్చే సందేహాలను నిపుణుల సహాయంతో నివృత్తి చేసుకుంటున్నామా?
- మన అని అనుకున్నవారితో మనకున్న సంబంధ బాంధవ్యాలు ఎలా వున్నాయి?
- సెల్ ఫోన్స్ లేదా ఇతర ఎలక్ట్రికల్ గాడ్జెస్ మీద అనవసరం గా యెంత సమయం వృధా చేస్తున్నాం?
- మనకునన్న కమ్యూనికేషన్స్ స్కిల్స్ (భావ వ్యక్తీకరణ నిపుణత) ఎలా వున్నాయి?

పై ప్రశ్నలకన్నింటికీ సమాధానాలు మన ముందరే వున్నాయి అవి పాఠ్యపుస్తకాలు,వార్తా పత్రికలూ, మన అవగాహన పెంచే వెబ్ సైట్స్,మన పెద్దలు,మన మిత్రులు, జ్ఞానానికి భాండాగారమైన అమూల్యమైన పుస్తకాలు కావచ్చు. ఏ విజయమైనా తనంతట తానుగా వచ్చి మనల్ని వరించదు. దానికి మానసికంగా ఎన్ని అవాంతరాలు ఎదురైనా సాధించి తీరాలనే పట్టుదలే మనసులో బలంగా నాటుకొని ప్రయత్నాలు ప్రారంభించాలి. మన ముందర అత్యున్నత స్థాయిల్లో ఉన్న వ్యక్తులను ఒక్క సారి పరిశీలించండి! అవకాశం ఉంటే పలకరించండి! ఏ ఒక్కరూ కూడా కృషి సాధన లేకుండా పైకి వచ్చామని చెబుతారేమో చూడండి! అందుకే మన ముందరున్న ప్రతి అవకాశాన్ని సానుకూలంగా ఉపయోగించుకుందాం అప్పుడు మీరే అంటారు భయం లేదు జయమే మనదే అంటారు!

❖❖❖❖❖




శ్రీ వంశీ రామరాజు గారు నిర్మించిన సద్గురు ఘంటసాల గుడిలోని ఘంటసాల వారి విగ్రహం -

వంశీ ఆశ్రమం హైద్రా బాద్

గాంధర్వ గాయకుడు శ్రీ ఘంటసాల వేంకటేశ్వర రావు 96 వ జయంతి సందర్భంగా, వాహిని తెలుగు మాసపత్రిక ఆ మహా గాయకునికి పుష్పాంజలి సమర్పిస్తోంది .


Like us on
Mirch Masala
INDIAN CUISINE
Order Online
www.mirchmasalaindian.com.au
Dine in at
Shop 3/41, The Boulevarde,
Strathfield, NSW - 2135
Ph: (02) 9746 3889
We Do Catering For All Ocassions
(A Group of BluGinger Pty Ltd)


INDIAN CUISINE
blu ginger
CANBERRA
Address: 5 Genge St,
Canberra ACT
Phone: (02) 6247 2228
http://www.bluginger.com.au
We Do Catering For All Ocassions
Like us on
(A Group of BluGinger Pty Ltd)



# తెలుగు అసోసియేషన్, సిడ్నీ
# డిసెంబరు 2018

Computed according to Druk Siddhantham with Chitra Paksha Ayanamsa. Tidhi and Nakshtra are finishing times and Varjyam is start and finish times in Australian Eastern Daylight Saving Time (AEDT)

## DECEMBER 2018

**Sri Vilambi Kartika Ba Navami to Margasirs Ba Navami**

Su – Suddha Ba – Bahula/Krishna Va – Varjyam
P – Purva U – Uttara R – Raahu Kaalam
Full – Thidhi or Nakshtra spread over midnight to midnight (24 hrs) & are applicable in NSW ACT VIC

**Panchanga Kartas: Neti Sivaramakrishna Sastry (Sydney) & Karra Bhaskara Sarma (Melbourne)**

| | | | | | |
|---|---|---|---|---|---|
| **SUN**<br>R - 16:30 to 18:30 | **30**<br>Ba Astami 7:49<br>Hasta 13:54<br>Va 21:52 to 23:27 | **2**<br>Ba Dasami 19:25<br>Uttara 9: 0<br>Va 17:15 to 18:49 | **9**<br>Su Vidiya 21: 7<br>Moola 13:41<br>Va 11:57 to 13:42 | **16**<br>Su Astami 11:41<br>P.Bhadra 6:46<br>Va 17: 7 to 18:51 | **●23**<br>Su Poornima 4:46<br>Mrugasira 4:46<br>Va 12:19 to 13:46 |
| **MON**<br>R - 7:30 to 9:30 | **31**<br>Ba Navami 7: 0<br>Chitra 13:46<br>Va 20:25 to 26:07 | **3**<br>Ba Ekadasi 18:28<br>Hasta 8:34<br>Va 16:30 to 18: 5 | **10**<br>Su Thadiya 23:17<br>P.Ashadha 16: 9<br>Va 0:17 to 2: 2 | **17**<br>Su Navami 12:57<br>U.Bhadra 8:39<br>Va 21:13 to 22:53 | **24**<br>Ba Padyami 1:39<br>Ba Vidiya 22:25<br>Arudra 2:21<br>Punarvasu 23:55<br>Va 13: 8 to 14:34 |
| **TUE**<br>R - 15:00 to 16:30 | **School Holidays**<br>NSW: 16 Dec - 31 Dec<br>VIC: 23 Dec – 31 Dec | **4**<br>Ba Dwadasi 17:49<br>Chitra 8:21<br>Va 13:59 to 15:35 | **11**<br>Su Chavithi Full<br>U.Ashadha 18:58<br>Va 1: 6 to 2:53<br>Va 23:30 to 1:19 | **18**<br>Su Dasami 13:22<br>Revathi 9:46<br>Varjyam Nil | **25**<br>Ba Thadiya 19:13<br>Pushyami 21:27<br>Va 7: 6 to 8:32 |
| **WED**<br>R - 12:00 to 13:30 | **Festivals & Holidays**<br>13 – Subrahmanya Shasti<br>16 - Dhanurmasam<br>25- Christmas<br>26 – Boxing Day | **5**<br>Ba Triodasi 17:31<br>Swathi 8:28<br>Va 14:13 to 15:52 | **12**<br>Su Chavithi 1:49<br>Sravanam 22:10<br>Varjyam Nil | **19**<br>Su Ekadasi 13: 0<br>Aswini 10:12<br>Va 6: 8 to 7:46<br>Va 19:37 to 21:11 | **26**<br>Ba Chavithi 16:16<br>Aslesha 19: 7<br>Va 9: 0 to 10:27 |
| **THU**<br>R - 13:30 to 15:00 | **Sydney**<br>Sun Rise Set<br>1 5:38 19:50<br>8 5:38 19:55<br>15 5:39 20:01<br>22 5:42 20:04<br>29 5:46 20:07 | **6**<br>Ba Chaturdasi 17:37<br>Visakha 9: 7<br>Va 13:17 to 14:57 | **13**<br>Su Panchami 4:33<br>Dhanista Full<br>Va 2:41 to 4:29 | **20**<br>Su Dwadasi 11:54<br>Bharani 9:44<br>Va 21: 9 to 22:40 | **27**<br>Ba Panchami 13:29<br>Makha 17:13<br>Va 6:10 to 7:38 |
| **FRI**<br>R - 10:30 to 12:00 | **Melbourne**<br>Sun Rise Set<br>1 5:53 20:25<br>8 5:52 20:31<br>15 5:53 20:37<br>22 5:56 20:41<br>29 6:00 20:43 | **●7**<br>Ba Amavasya 18:18<br>Anuradha 10: 6<br>Va 16: 3 to 17:45 | **14**<br>Su Shasti 7:13<br>Dhanista 1:16<br>Va 9:20 to 11: 8 | **21**<br>Su Triodasi 10: 3<br>Kruthika 8:34<br>Va 23:29 to 0:59 | **28**<br>Ba Shasti 11: 9<br>Pubba 15:36<br>Va 0:40 to 2:10<br>Va 22:27 to 23:58 |
| **SAT**<br>R - 09:00 to 10:30 | **1**<br>Ba Navami 20:45<br>Pubba 9:48<br>Va 16:45 to 18:18 | **8** Margasiram<br>Su Padyami 19:28<br>Jyesta 11:35<br>Varjyam Nil | **15**<br>Su Sapthami 9:41<br>Satabhisham 4:10<br>Va 11:16 to 13: 2 | **22**<br>Su Chaturdasi 7:40<br>Rohini 6:56<br>Va 12: 2 to 13:29 | **29**<br>Ba Sapthami 9:15<br>Uttara 14:26<br>Va 22:39 to 0:13 |

**shadananam kumkuma raktavarnam mahamathim divya mayuravahanam |**
**rudrasya soonum surasainya nadham guham sadaham saranam prapadye ||**




AVI

AUSTRALASIAN VAULTING INDUSTRIES

SAFE DEPOSIT BOXES



Largest & Most Secure Vault
In Western Sydney

Affordable (from$22pm) - Complimentary Insurance ($10k free)
Eyelock Biometrics - Unlimited Access - 10 years Experience

VISIT US FOR A TOUR OF THE VAULT

H145, 28 Lexington Dr
BELLA VISTA

02 8326 7907

www.avivaults.com.au

# Apex Dental Centre

Gentle, caring, quality dentistry



FREE Initial Consultation*

- ✓ General & preventative care
- ✓ Complete family care
- ✓ Cosmetic dentistry
- ✓ Gum disease and bad breath
- ✓ Crowns & Bridges
- ✓ Implants
- ✓ Full and partial dentures

* For non health fund members and no gap for health fund members.

*We have Hindi, Telugu, Kannada, Marathi, Gujrati speaking dentists*

## FOUR CONVENIENT LOCATIONS

| BAULKHAM HILLS | LIVERPOOL | QUAKERS HILL | WENTWORTHVILLE |
|---|---|---|---|
| Suite 110, 10 Century Cct | Suite 4,61 Moore St | 206 Farnham Rd | 31/15-17 Lane St |
| Tel: 8850 4525 | Tel: 9602 7815 | Tel: 9626 5553 | Tel: 98964949 |

CALL TODAY FOR AN APPOINTMENT 1300 APEX DENTAL

www.apexdentalcentre.com.au

WESTMEAD
DOCTORS



Shop 6, Coles Complex
29-33 Darcy Road
WESTMEAD

PH: 9687 4000
WESTMEADDOCTORS.COM.AU

Open 7 days

BULK BILLING AVAILABLE

## GENERAL PRACTICE

Telugu and
Hindi speaking
Female GPs
Male GPs

## ALLIED HEALTH

Psychologist
Physiotherapist
Podiatrist
Dietitian

## SPECIALISTS

Paediatricians
Adult Physician
Geriatrician
Cardiologist

## ONSITE PATHOLOGY

# BRAND NEW MELBOURNE APARTMENTS FOR SALE

**1 bed** from **$489,000*** | **2 beds** from **$669,000*** | **3 beds** from **$899,000***




**2018 WINNER!**

**CENTRAL EQUITY**

**HIA Victorian Apartment Complex Of The Year**

Central Equity is HIA Victoria's most Awarded Apartment Developer
2011 • 2012 • 2016 • 2018



### Prime Southbank Location

In the heart of Melbourne's Arts precinct, walk to Melbourne CBD, Crown Entertainment Complex, Royal Botanic Gardens, Flinders Street Station, restaurants, cafés, trains, trams & more. **Easy Access to RMIT & Melbourne University.**

Exclusive resident facilities: Residents' lounge, dining, landscaped BBQ terrace, indoor pool, gym, sauna, cinema, concierge & more.



*Photo taken at a recently completed Central Equity housing estate.*

**PLUS:** Melbourne House & Land in 2 suburban locations from $448,000*

**CENTRAL EQUITY**

*OVER 75 PROJECTS DELIVERED AS PROMISED*

Multi-Award Winning Melbourne Developer

HIA UDIA APPA IPROPERTY

**Inspect in Sydney by appointment:**

**299 Elizabeth Street, Sydney NSW 2000**

**1800 44 55 20** Multilingual staff available, many Indian languages spoken

**melbournepropertyshow.com**

*Prices as at 28/11/2018, until sold.